ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 25-09- 2026 | సంపుటి: 17, సంచిక: 174, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

2030 నాటికి
పేదరిక నిర్మూలన

2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ



రాష్ట్ర అభివృద్ధి కార్యాచరణకు వేగం పెంచే దిశగా కీలక నిర్ణయాలు

TSDPS బలోపేతం.. ప్రత్యేక PMU ఏర్పాటు

జిల్లా అభివృద్ధి ప్రణాళికలు, ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్‌కు రూపకల్పన

ప్రభుత్వం-GFST భాగస్వామ్యానికి ప్రతిపాదన : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజాకలం) :

తెలంగాణను 2030 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా, 2033 నాటికి దేశంలోనే తొలి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యాచరణకు మరింత వేగం పెంచనుంది. రాష్ట్ర దీర్ఘకాలిక ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యాలను వేగంగా సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన గురువారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఆర్థిక, ప్రణాళిక శాఖల కార్యదర్శులతో పాటు పలువురు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్‌కు చెందిన GFST వైస్ చైర్మన్ ఎస్.పీ. టక్కర్‌తో పాటు GFST ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక, అమలు వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం,శాఖల మధ్య సమన్వయాన్ని పెంచడం, అభివృద్ధి ఫలితాలను నిరంతరం పర్యవేక్షించేలా వ్యవస్థల ను రూపొందించడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

తరువాయి 2వ పేజీలో...



అక్షిత రాణి కుటుంబానికి
ప్రభుత్వం అండ

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- రూ. 8.24 లక్షల పరిహారం ఇందిరమ్మ ఇల్లు ఉద్యోగం ప్రకటించిన మంత్రి

పెద్దపల్లి: సెప్టెంబర్24:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అన్యాయంగా హత్యకు గురైన దళిత ఇంజనీరింగ్ విద్యార్థిని తాండ్ర అక్షిత రాణి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని,నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో ఇటీవల హత్యకు గురైన అక్షిత రాణి తల్లిదండ్రులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ పరామర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అక్షిత రాణి హత్య ఘటనలో నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అక్షిత రాణి హత్య ఘటనకు బాధ్యులైన వారిని ప్రత్యేక దర్యాప్తు ద్వారా గుర్తించి,చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, నిందితులపై చార్జిషీట్

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ ముహమ్మద్' అవార్డు ప్రదానం

బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026కు సీఎం ఎంపిక - కేరళ నిలంబూరులో అవార్డు ప్రదానోత్సవం - రైతు, బీసీ, ప్రజా సంక్షేమ పాలనకు గుర్తింపు



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజాకలం) :

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్ – 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్–2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ఎంపికయ్యారు. కేరళకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన విస్తృత్త కార్యక్రమాలు, దూరదృష్టి గల నాయకత్వానికి గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. అవార్డు ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి. అనిల్‌కుమార్, ప్రముఖ మేధావి కల్పేట్టా నారాయణన్ జ్యూరీగా వ్యవహరించారు. ప్రజాస్వామిక విలువలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రత్యేకంగా కొనియాడింది. ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రదానం చేస్తారు. పురస్కారం కింద రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు.వేదుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి. వేణుగోపాల్, ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక ఉపన్యాసం చేస్తారు. ఆర్యదాన్ ముహమ్మద్ కేరళ కాంగ్రెస్ సీనియర్ నేత. 8 సార్లు ఎమ్మెల్యేగా, కేరళలోని వివిధ మంత్రివర్గాల్లో నాలుగు సార్లు వివిధ శాఖలకు మంత్రిగా సేవలు అందించారు. రాజనీతిజ్ఞుడైన ఆర్యదాన్ ముహమ్మద్ దూరదృష్టి గల నేతగా, అద్భుతమైన పార్లమెంటేరియన్ గా, సమర్థుడైన పాలకునిగా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా కేరళ ప్రజల మదిలో నిలిచిపోయారు. నిజాయితీ, లౌకిక విలువలు, ప్రజా సంక్షేమ పాలనకు మారుపేరుగా ఆర్యదాన్ ముహమ్మద్ గుర్తింపుపొందారు.

విద్యార్థులకు అందుబాటులో
వసతి గృహ ఏర్పాటు



మంచిర్యాల జిల్లా// ప్రజాకలం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24:

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం షెడ్యూల్ కులముల సంక్షేమ వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులముల సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్, చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తివారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ షెడ్యూల్ కులముల విద్యార్థుల సంక్షేమం దిశగా 1 కోటి 81 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో వసతి గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 1 కోటి 50 లక్షల రూపాయలతో జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయలతో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, కోటపల్లి మండలంలో సైతం షెడ్యూల్ కులముల వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మందమర్రి ప్రాంతంలోని భూములలో సింగరేణి సంస్థ సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...



తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక
గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయాలి

చారిత్రక కట్టడాల పరిరక్షణతో పాటు ఆదాయ వనరుల పెంపునకు ప్రణాళికలు

పర్యాటక రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు పెంచాలి

పర్యాటక ప్రదేశాల అభివృద్ధితో పాటు ఉపాధి, ఆదాయ వనరులు సృష్టించాలి

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం

సమీక్ష సమావేశంలో పాల్గొన్న పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజాకలం) :

తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. పర్యాటక అభివృద్ధి అంటే పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకేవలం పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడం మాత్రమే కాదని, తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం కూడా అందులో భాగమేనని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు, ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచుతూ రాష్ట్ర పర్యాటక రంగాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

దానం నాగేందర్‌కు
సుప్రీంకోర్టు బిగ్ షాక్

- అనర్హత వేటు ఖరారు

- ఖైరతాబాద్‌కి ఉపఎన్నికలే!



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వ్యవహారంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద తనపై తెలంగాణ హైకోర్టు విధించిన అనర్హత వేటును సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను నిర్వ్యంద్వంగా కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సమర్థిస్తూ ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిందని, అక్కడ ఉపఎన్నికలకు వెళ్లాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని రంగంలోకి దించినప్పటికీ, దానం నాగేందర్‌కు ఎలాంటి ఉపశమనం లభించలేదు. విచారణ సమయంలో ధర్మాసనం , లాయర్ రోహత్గీ మధ్య

తరువాయి 2వ పేజీలో...

2030 నాటికి పేదరిక నిర్మూలన

మొదటి పేజీ తరువాయి...

TSDPSకు ప్రత్యేక PMU

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం (TSDPS)ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (PMU) ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర ప్రాధాన్యతా అభివృద్ధి కార్యక్రమాలకు వ్యూహాత్మక ప్రణాళిక రూపొందించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం, కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ, పురోగతిని వేగవంతం చేయడం వంటి బాధ్యతలను ఈ విభాగం నిర్వహించనుంది.

2030 నాటికి 'జీరో పావర్టీ'

2030 నాటికి తెలంగాణను 'జీరో పావర్టీ' రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక, లక్ష్యిత కార్యక్రమాలను అమలు చేయనున్నారు. పేదరికానికి గురయ్యే కుటుంబాలను గుర్తించి, వారికి అందాల్సిన వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడంతో పాటు స్థిరమైన జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు చేపట్టనున్నారు. పేదరిక నిర్మూలన కార్యక్రమాల ఫలితాలను కొలిచేందుకు, పర్యవేక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ

తెలంగాణను 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు వేగవంతమైన, కేంద్రీకృత అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించనున్నారు. రాష్ట్రంలోని బలాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు పెట్టుబడులు, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలు, సమ్మిళిత అభివృద్ధికి కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు.

రంగాల వారీ నిపుణుల సేవలు

రాష్ట్ర ప్రభుత్వ సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు వివిధ రంగాల్లో ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన నిపుణులు, కన్సల్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించారు. ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అవసరమైన సాంకేతిక, వ్యూహాత్మక సహకారాన్ని నిపుణుల ద్వారా పొందనున్నారు.

ప్రభుత్వం–GFST భాగస్వామ్యం

వ్యూహాత్మక ప్రణాళిక, డేటా ఆధారిత నిర్ణయాలు, సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్ సపోర్ట్, సామర్థ్య నిర్మాణం, పర్యవేక్షణ, కీలక అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలుకు తెలంగాణ ప్రభుత్వం–GFST మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకునే ప్రతిపాదనను సిద్ధం చేయాలని నిర్ణయించారు.

జిల్లాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు

రాష్ట్ర స్థాయి అభివృద్ధి లక్ష్యాలను జిల్లాల స్థాయిలో కొలిచే వీలున్న ఫలితాలుగా మార్చేందుకు సమగ్ర జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఈ ప్రణాళికలకు డేటా ఆధారిత డ్యాష్‌బోర్డులు, స్పష్టమైన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, కొలిచే వీలున్న ఫలితాలు, బడ్జెట్ అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకో నున్నారు. దీంతో జిల్లాల అభివృద్ధి పురోగతిని నిరంతరం పర్యవేక్షించడంతో పాటు లోటు పాట్లను గుర్తించి, అవసరమైన చోట సకాలంలో దిద్దుబాటు చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్

ప్రభుత్వ శాఖలు, రంగాల నిపుణులు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, అభివృద్ధి సంస్థలు, ఇతర కీలక భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకురావడానికి ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయనున్నారు.

ఈ గ్రోత్ ల్యాబ్స్‌లో ప్రధానంగా పేదరిక నిర్మూలన, మౌలిక వసతులు–లాజిస్టిక్స్, ఆరోగ్యం, పర్యాటకం, పశుసంపద–ఆక్వాకల్చర్, పట్టణీకరణ, అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ అంశాలపై దృష్టి సారించనున్నారు.

అభివృద్ధి అవకాశాలను గుర్తించడం, అమలులో ఉన్న అవరోధాలను పరిష్కరించడం, రంగాల వారీ వ్యూహాలను రూపొందించడం, ప్రాధాన్యతలను కాలపరిమితితో కూడిన, కొలిచే వీలున్న కార్యాచరణ ప్రణాళికలుగా మార్చడం గ్రోత్ ల్యాబ్స్ ప్రధాన ఉద్దేశంగా ఉంటుంది.

ఫలితాల ఆధారంగా అభివృద్ధి

TSDPS-PMU బలోపేతం, జిల్లా అభివృద్ధి ప్రణాళికలు, ఏడు సెక్టోరల్ గ్రోత్ ల్యాబ్స్, రంగాల నిపుణుల సేవలు, ప్రభుత్వం–GFST భాగస్వామ్యం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సమగ్ర సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. డేటా ఆధారిత నిర్ణయాలు, ఫలితాలపై దృష్టి, మిషన్ మోడ్‌లో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఈ వ్యవస్థ దోహదపడనుంది. 2030 నాటికి పేదరిక నిర్మూలన, 2033 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలను వేగంగా సాధించేందుకు రాష్ట్ర అభివృద్ధి దార్శనికతను కార్యాచరణలోకి తీసుకురావడమే ఈ నిర్ణయాల ప్రధాన ఉద్దేశమని సమావేశంలో స్పష్టం చేశారు. సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక

గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి...

గురువారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో పర్యాటక, సాంస్కృతిక శాఖల ఉన్నతాధికారులతో భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులు, శాఖ పరిధిలోని ఆస్తుల వినియోగం, బడ్జెట్ కేటాయింపులు, ప్రైవేట్ పెట్టుబడులు, చారిత్రక కట్టడాల పరిరక్షణ, పర్యాటక బ్రాండింగ్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పర్యాటక రంగంలో ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యాన్ని విస్తృతం చేయాలని, పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో కొత్త ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిధులపై మాత్రమే ఆధారపడకుండా పర్యాటక శాఖకు చెందిన ఆస్తులను సమర్థంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. భవనాలు ఉన్న ఆస్తులు, ఖాళీ స్థలాలు, PPP విధానంలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆదాయాన్ని సమకూర్చే విధంగా ఆస్తులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే చర్యలు చేపట్టాలని సూచించారు.

టూరిజం ద్వారా తెలంగాణకు గ్లోబల్ గుర్తింపు

తెలంగాణలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, హిల్ టూరిజం తదితర విభాగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను ప్రపంచ పర్యాటక పటంలో నిలిపేలా విస్తృత స్థాయిలో బ్రాండింగ్, మార్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, విదేశీ పర్యాటకులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని చెప్పారు. పర్యాటక ప్రాంతాల్లో హోటళ్లు, రిసార్టులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలని సూచించారు.

చారిత్రక సంపద పరిరక్షణకు ప్రభుత్వ మద్దతు

రాష్ట్రంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యతలో కీలక భాగమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రామప్ప వంటి చారిత్రక ప్రదేశాల్లో పరిరక్షణ, నిర్వహణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. అదే సమయంలో కొత్త పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వ బాధ్యతగా చేపట్టాల్సిన పరిరక్షణ కార్యక్రమాలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టగల అభివృద్ధి ప్రాజెక్టుల మధ్య సమతుల్యత పాటించాలని అధికారులకు సూచించారు.

'తెలంగాణ దర్శిని'కి ప్రాధాన్యం

విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెంచేందుకు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని సమావేశంలో చర్చించారు. విద్యార్థులను చారిత్రక ప్రదేశాలు, మ్యూజియంలు, ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లడం ద్వారా రాష్ట్ర వారసత్వంపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పర్యాటకరంగంపై చిన్న వయసు నుంచే ఆసక్తి పెంచడంతో పాటు భవిష్యత్ తరాలకు తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు వివరించారు.

పెట్టుబడులకు అనుకూల వాతావరణం

పర్యాటక ప్రాజెక్టులకు ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. లీజు విధానాలు, ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత, పెట్టుబడిదారుల ఆసక్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మార్పులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి అవసరమైన చోట అన్ని శాఖల అధికారులతో ఉమ్మడి సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలవ్యవధిలో కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తూ.. పెట్టుబడులు, ఉపాధి, ఆదాయం పెరిగేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.హో ఈ సమాజంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి, ఫైనాన్స్ ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రెటరీ స్నిగ్ధా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్షిత రాణి కుటుంబానికి ప్రభుత్వం అండ

మొదటి పేజీ తరువాయి...

నమోదు చేసి,కేసును పటిష్టంగా దర్యాప్తు చేసేలా పోలీసు శాఖకు ఆదేశాలు ఇస్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబానికి రూ.4.12 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మరో రూ.4,1 2లక్షల పరిహారం అందజేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లుతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని ప్రకటించినందుకు ఎమ్మెల్యే విజయ రమణారావుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి తెలిపారు.రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, ఘటనకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

అక్షిత రాణి కుటుంబానికి ప్రభుత్వ విప్ భరోసా

అక్షిత రాణి కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసే రూ.5 లక్షల ఇందిరమ్మ ఇంటితో పాటు,ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుక, సిమెంట్,కంకర తదితర సామగ్రిని సమకూర్చి,కుటుంబంపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా తానే దగ్గరుండి బాధ్యత తీసుకుంటానని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు.బాధిత కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారు. నిందితులు ఎవరైనా సరే చట్టం పరిధిలో వారికి కఠిన శిక్ష పడేల ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. చట్టంలో ఉన్న నిబంధనల మేరకు గరిష్ఠ శిక్ష పడేలా దర్యాప్తు,న్యాయపరమైన ప్రక్రియను పటిష్టంగా కొనసాగిస్తామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు. గతంలో సుల్తానాబాద్‌లో జరిగిన ఘటనలో 24 గంటలు గడవకముందే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత ఘటనపై దర్యాప్తు కూడా వేగంగా కొనసాగుతోందని,ఇప్పటికే సుమారు 90 నుంచి 95 శాతం వరకు క్లూలను సేకరించినట్లు తెలిపారు.రానున్న ఒకటి రెండు రోజుల్లో దర్యాప్తు పూర్తయ్యే అవకాశం ఉందని,నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

–రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

రాష్ట్రంలో మహిళలపై వేధింపులకు పాల్పడిన వాళ్లు ఎంతటి వారైనా శిక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం బాధిత కుటుంబానికి 4 లక్షల 12 వేల 500 రూపాయలు చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్లు,సంబంధిత ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు,జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

జూరాల ఆయకట్టుకు వారాబందీతో సాగునీరు

రైతులను కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే

జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండనివ్వం: మంత్రి వాకిటి శ్రీహరి

వనపర్తి : జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు వారాబందీ విధానంలో సాగునీటిని అందిస్తామని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చూస్తామని తెలిపారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశం నిర్వహించారు. జూరాల ప్రాజెక్టు ఆయకట్టుకు సాగునీటి విడుదల, నీటి లభ్యత, ఆయకట్టు అవసరాలు, పంటలకు నీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రస్తుత నీటి పరిస్థితిపై అధికారుల నుంచి వివరాలు తీసుకుని, రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..... రైతులపై నిజమైన ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. రైతులను కాపాడుకునే బాధ్యత ప్రజా ప్రభుత్వంపై ఉందని, ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కృష్ణా నదిలో నీటి లభ్యత, జూరాల ఆయకట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వారాబందీ పద్ధతిలో సాగునీటిని అందిస్తామని తెలిపారు. వచ్చే వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై తగిన శ్రద్ధ చూపలేదని మంత్రి విమర్శించారు. ఎన్నికల ముందు నార్లాపూర్ వద్ద ఒక్క పంపును ఆన్ చేసి ప్రాజెక్టు పూర్తయినట్లు ప్రచారం చేశారని ఆరోపించారు. పాలమూరు రైతుల ప్రయోజనాల కోసం గతంలో వరద నీటిని వినియోగించడంపై, కృష్ణా–భీమా నదులపై అవసరమైన బ్యారేజీల నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి జూరాలకు నీటిని తీసుకురావడంపై ప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టిందని, అయితే దీనిపై ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. రైతులకు సాగునీటిని వారాబందీలో ఇస్తామన్నారు.రైతులను కాపాడుకునే బాధ్యత మాదని తేల్చి చెప్పారు.జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండనివ్వమని,వచ్చే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. జూరాల ప్రాజెక్టు నిర్మాణ నాణ్యతను ప్రస్తావిస్తూ, భారీ వరద ప్రవాహాలు వచ్చిన సందర్భాల్లోనూ ప్రాజెక్టు నిలకడగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

విద్యార్థులకు అందుబాటులో వసతి గృహ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...

చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, రామకృష్ణాపూర్ సమీప ప్రాంతాల ప్రజల కోసం మందమర్రి మండల కేంద్రంలో 50 పడకలతో ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఆర్.కె. ఓ.సి.లో నూతన గని ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, మండల కేంద్రంలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జర్మనీ భాష నేర్పించి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 70 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహసిల్దార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, విద్యా బోధన, పరిసరాలను పరిశీలించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు బ్యాగులు, బూట్లను పంపిణీ చేశారు.

దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టు బిగ్ షాక్

మొదటి పేజీ తరువాయి...

ఆసక్తికరమైన వాదనలు జరిగాయి. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనలను ప్రస్తావిస్తూ స్పీకర్ గతంలో ఇచ్చిన ఆర్డర్ శైలిపై జస్టిస్ బాగ్చి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీనిపై రోహత్గీ వాదిస్తూ.. పార్టీ ఫిరాయింపులలో క్షమాపణ, ఘర్ వాపసీ అనే అంశం కూడా ఉంటుందని, నాగేందర్ ఇప్పటికీ తన సొంత పార్టీతోనే ఉంటూ సమావేశాలకు హాజరవుతున్నారని కాపాడే ప్రయత్నం చేశారు. రాజకీయాల్లో అంటరానితనాన్ని, పొరపాట్లను తుడిచేందుకే రాజ్యాంగం ఇలాంటి వెసులుబాటు కల్పించిందని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ ఘర్ వాపసీ ప్రతిపాదనను జస్టిస్ బాగ్చి ఏమాత్రం ఆమోదించలేదు. స్వచ్ఛందంగా ఒక పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్న మరుక్షణమే అసెంబ్లీ సభ్యత్వాన్ని శాశ్వతంగా కోల్పోతారు అని స్పష్టం చేశారు. ఈ రకమైన వ్యూహాలు అనర్హత నుంచి కాపాడలేవని తేల్చిచెప్పారు. మీరు తిరిగి మీ సొంత పార్టీలోకి వెళ్లవచ్చు, కానీ కోల్పోయిన ఎమ్మెల్యే పదవి మాత్రం పునరుద్ధరణ కాదు. అంతగా కావాలనుకుంటే మీ పార్టీ మిమ్మల్ని రాజ్యసభకు పంపుకోవచ్చు అని కోర్టు అత్యంత ఘాటుగా వ్యాఖ్యానించింది.రెండు పార్టీల తరఫున ఒకేసారి చక్రం తిప్పే ప్రయత్నం చేయడం, బి–ఫారాలు తీసుకుని ఎంపీగా పోటీ చేసి, తిరిగి ఎమ్మెల్యే సీటును రక్షించుకోవాలని చూడటం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం తేల్చేసింది. 2023లో బీఆర్ఎస్ తరఫున గెలిచి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ నుంచి పోటీ చేయడం ద్వారా పదో షెడ్యూల్ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించారని ధర్మాసనం అభిప్రాయపడింది. సుప్రీం కోర్టు కూడా హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించడంతో నాగేందర్ సభ్యత్వం అధికారికంగా రద్దయింది. ఈ తీర్పుతో ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమైంది. రాజ్యాంగ స్ఫూర్తిని, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రధాన ఉద్దేశాన్ని కాపాడేలా సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ఇది ఒక గట్టి హెచ్చరికగా నిలవడమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఊహించని రాజకీయ పరిణామాలకు దారితీసే అవకాశం ఉందనడంలో సందేహం లేదు.


నేను పోటీకి సిద్ధం.... ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. చట్టపరమైన ప్రక్రియను గౌరవించే తాను న్యాయపోరాటం చేశానని చెప్పారు. ఇక తన భవిష్యత్తును ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. "కోర్టు తీర్పు ఇలా వస్తుందని ముందే ఊహించాను. అయితే రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ నిబంధనల ప్రకారం కొంత ఊరట లభిస్తుందని భావించాను. అందుకే చట్టపరంగా చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాను" అని దానం నాగేందర్ పేర్కొన్నారుఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో తాను సిద్ధంగా ఉన్నట్లు దానం తెలిపారు. ఖైరతాబాద్ ప్రజలతో తనకు దశాబ్దాలుగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ వారికి అండగా ఉన్నానని చెప్పారు. రాబోయే ఉప ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీర్వాదం కోరతానన్నారు.

రైతుల పేరుతో రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్

- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజాకలం) :

కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ చామల కిరణ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ఏదో జరుగుతున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నేతలను ఆరు బృందాలుగా పవర్ స్టేషన్ల వద్దకు పంపుతున్నారు. కేసీఆర్ విద్యుత్ ఛార్జీల కోసం పోరాటం చేశారని కేటీఆర్ అబద్దాలు చెప్తున్నారు. 2,000 సంవత్సరంలో బషీర్ బాగ్ కాల్పులు జరిగినప్పుడు కేసీఆర్ టీడీపీలోనే ఉన్నారని అన్నారు. కేసీఆర్ 2001 లో టీడీపీ నుంచి బయటకు వచ్చారు. మంత్రి పదవి ఇవ్వలేదు,డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చారని కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చారు.కేటీఆర్ చరిత్ర తెలుసుకో. రైతులకు ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు కాంగ్రెస్ పార్టీది. బిఆర్ఎస్ హయాంలో డిస్కంలలో 81 వేల కోట్ల అప్పులు చేశారు. ఛత్తీస్ ఘడ్ నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది.కేసీఆర్ పిట్ట కథలు చెప్పడం బంద్ చేయాలని అన్నారు.చత్తీస్ ఘడ్ విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయి. ఇతర రాష్ట్రాల్లో తక్కువకే విద్యుత్ లభించే అవకాశం ఉన్నా చత్తీస్ ఘడ్ తో ఒప్పందం చేసుకున్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ బదులు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడి వెయ్యి కోట్లు నష్టం కలిగించారు. యాదాద్రిని ఓపెన్ బిడ్డింగ్ పెట్టకుండా నామినేషన్ పద్ధతిలో బి.హెచ్.ఈ.ఎల్ కు ఇచ్చి కమీషన్లు తీసుకున్నారు. విద్యుత్ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. మాజీ విద్యుత్ శాఖా మంత్రి జగదీష్ రెడ్డికి ఫామ్ హౌస్ లు ఎక్కడివి. ఎల్ నినో పై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. రైతులకు మేలు జరగాలని బిఆర్ఎస్ కోరుకోవాలి. రైతుల పేరుతో రాజకీయం చేస్తున్నారు. విపత్తులో రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని బిఆర్ఎస్ ఆలోచన చేస్తోంది. రైతులు ఎక్కువగా వరి పంటపై కాకుండా ఇతర పంటలపై



దృష్టి పెట్టాలని ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో ఏ ప్రాజెక్టుల వద్ద ఎంత అవినీతికి పాల్పడ్డారో మా వద్ద లెక్క ఉంది. నామినేషన్ పద్ధతిలో పవర్ ప్రాజెక్టుల కాంట్రాక్టులు ఇచ్చి కమిషన్లు పొందారు. నిరంతరం రైతులకు,ప్రజలకు కరెంటు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఫామ్ హౌస్ బాగోతాలను డైవర్ట్ చేయాలని బిఆర్ఎస్ ప్రయత్నం చేస్తోంది. తమకు ఓట్లు వేయలేదని ప్రజలు,రైతులపై బిఆర్ఎస్ కక్ష పెట్టుకుంది. ఎల్ నినోతో వచ్చిన కరువును కాంగ్రెస్ పై నెపం నెట్టాలని బిఆర్ఎస్ చూస్తోంది. బిఆర్ఎస్ రైతుల ను రెచ్చగొట్టి పంటకు వేయించి రైతులు ఆగం కావాలని భావిస్తోంది. బిఆర్ఎస్ ను రైతులు, ప్రజలు క్షమించరు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నేతల ఫైల్స్ ను ఒక్కొక్కటి బయట పెడతాము. మిగులు రాష్ట్రాన్ని 10 ఏళ్ళల్లో బిఆర్ఎస్ ప్రభు త్వం అప్పుల మయం చేసిందని ఆరోపించారు.

వ్యర్థాలతో విలువైన వస్తువుల తయారీపై విద్యార్థులకు అవగాహన

కల్లూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా-2026



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజాకలం):

కోరుట్ల మండలం కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా–2026 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'వేస్ట్ టు వెల్త్' కార్యక్రమం ద్వారా వ్యర్థ పదార్థాలను పునర్వినియోగం చేసుకుని ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే నాలుగు రకాల వ్యర్థాల వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం వ్యర్థాల వేరు చేయడం, వ్యర్థాల నిర్వహణ అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అత్తాపూర్ పోలీసుల తీరుపై మెట్‌పల్లి న్యాయవాదుల నిరసన

- విధులు బహిష్కరించి కోర్టు గేట్ వద్ద నినాదాలు



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజా కలం):

రంగారెడ్డి బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు షేక్ అఖీబ్, ఫిజా షాలపై అత్తాపూర్ పోలీసులు వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధమని మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి అన్నారు.న్యాయవాదులపై దాడి, బెదిరింపులకు పాల్పడిన పోలీసులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం న్యాయవాదులపై అత్తాపూర్ పోలీసులు దాడి చేసి బెదిరించారనే ఆరోపణలకు నిరసనగా గురువారం మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. అనంతరం కోర్టు ప్రధాన గేట్ వద్ద నిరసన చేపట్టి పోలీసుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి రాంరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయవాదుల పట్ల పోలీసుల ధోరణి ఇప్పటికైనా మారాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్‌తో పాటు న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, పోలకొండ దయాకర్ వర్మ, గండ్ర ప్రవీణ్ రావు, కంతి మోహన్ రెడ్డి, పుప్పాల భానుమూర్తి, తోగిటి రాజశేఖర్, కట్కమ్ వేణుగోపాల్, అలాల శంకర్, గజేల్లి రాందాస్, ద్యావని సత్యనారాయణ, కోల అశోక్, చింతకుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గణపతి నిమజ్జనం

కృతజ్ఞతలు తెలిపిన మెట్ పల్లి మున్సిపల్ పాలక పక్షం

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజాకలం) జిల్లా కలెక్టర్ జి. సత్యప్రసాద్ ఆదేశాలు, సూచనల మేరకు మెట్‌పల్లి పట్టణంలోని ఆరపేట, వట్టి వాగు వద్ద నిర్వహించిన గణపతి నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో



విజయవంతంగా ముగిసింది. నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు సహకరించిన ఆర్డీఓ, డీఎస్పీ, ఎమ్మార్వో, సీఐ, ఎస్ఐలతో పాటు మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది, పోలీస్, ఫైర్, ఫిషరీస్, ఎస్సారెస్పీ ఇంజినీరింగ్, విద్యుత్, వైద్య శాఖల అధికారులు, సిబ్బందికి మెట్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన పట్టణ ప్రజలకు కూడా పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌లో మట్టి గణపతి విగ్రహాలను వినియోగించాలని ప్రజలను మరోసారి కోరారు. పర్యావరణహిత గణపతి విగ్రహాల వినియోగంతో నీటి వనరులను పరిరక్షించడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

కొత్తపేట గ్రామంలో కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

-మృతుని తల్లి నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ

ఎండపల్లి, సెప్టెంబర్ 24 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని కొత్తపేట గ్రామం లో కొప్పుల రాజశేకర్ తండ్రి బుచ్చయ్య వయస్సు (23) సంవత్సరాలు



అను ఆతడు నిన్న రాత్రి వినాయక నిమజ్జనం సంధర్భంగా, స్పీకర్ బాక్స్ లకు ఇచ్చిన కరెంట్ కనెక్షన్ ను తీసివేసే ప్రయత్నం లో ప్రమాధవశాత్తు కరెంట్ షాక్ తగిలి మరణించినాడు అని అతని తల్లి కొప్పుల నీల ఫిర్యాది మేరకు, వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేసి అట్టి కేసు దర్యాప్తు లో భాగంగా నేర స్థలాన్ని సందర్శించి, మృతుడు శవం కు శవ పంచనామా నిర్వ హించినారు. ఆ తర్వాత మృతుడి శవం కు పోస్ట్ మార్టం నిమ్మితం ప్రభుత్వ హసుపత్రి, జగిత్యాల కు తరలించి, తదనంతరం మృతుడి అంత్యక్రియల నిమిత్తం మృతుడి శవం ను బంధువులకు అప్పజేప్పి నట్లు వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

పాలిటెక్నిక్ వ్యవస్థపై స్పష్టత ఇవ్వాలి

- పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్

మెట్ పల్లి:(కోరుట్ల) సెప్టెంబర్ 24(ప్రజాకలం): జీవో 97లో పేర్కొన్న అంశాల నేపథ్యంలో పాలిటెక్నిక్ వ్యవస్థను విద్యా చట్టం పరిధిలోనే కొనసాగించేలా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మేకల అక్షయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆగస్టు 14న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పాలిటెక్నిక్ వ్యవస్థను విద్యా చట్టం పరిధి నుంచి తొలగించి స్కిల్ యూనివర్సిటీ (పీపీపీ) చట్టం పరిధిలో చేర్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీనికి నిరసనగా గురువారం కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో కలిసి భోజన విరామ సమయంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ శాంతియుత నిరసన చేపట్టారు. జీవో 97కు త్వరగా సవరణ జీవో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ.. కేబినెట్ సమావేశం అనంతరం 40 రోజులుగా పాలిటెక్నిక్ విద్యార్థులు ఉధృతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రభుత్వం హై లెవల్ కమిటీని ఏర్పాటు చేసి పాలిటెక్నిక్ వ్యవస్థలోని భాగస్వాముల నుంచి అభిప్రాయాలను సేకరించిందన్నారు. హై లెవల్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించినప్పటికీ ఇప్పటివరకు



ప్రభుత్వం నుంచి స్పష్టమైన సవరణ జీవో వెలువడలేదని తెలిపారు.హై లెవల్ కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను పాలిటెక్నిక్ వ్యవస్థలోని భాగస్వాములకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 1న నిర్వహించనున్న తదుపరి కేబినెట్ సమావేశంలో పాలిటెక్నిక్ వ్యవస్థను విద్యా చట్టం పరిధిలోనే కొనసాగిస్తామని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు. అక్టోబర్ 1లోపు జీవో 97కు సవరణ జీవో లేదా స్పష్టమైన అధికారిక ధ్రువీకృత ప్రకటన వెలువరించకపోతే, అక్టోబర్ 2 నుంచి పాలిటెక్నిక్ వ్యవస్థ పరిరక్షణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మేకల అక్షయ్ కుమార్ వెల్లడించారు.

పౌల్ట్రీ రైతుల అభ్యున్నతికి కృషి

- లేయర్ పౌల్ట్రీ ఫార్మ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జె గంగాధర్



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజాకలం):-

పౌల్ట్రీ రంగంలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిఎం గ్రామానికి చెందిన గుజ్జె గంగాధర్‌కు అరుదైన గౌరవం లభించింది. జగిత్యాల జిల్లా లేయర్ పౌల్ట్రీ ఫార్మ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆయన నియమితులయ్యారు. మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుడుకారం నవీన్ ఆధ్వర్యంలో గంగాధర్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం పట్ల వేములకుర్తి గ్రామ యువకులు, రైతులు, గ్రామ పెద్దలు, మిత్రులు గంగాధర్‌ను శాలువాలతో సన్మానించి అభినందించారు. రైతుల ప్రయోజనాల కోసం పని చేసిన ఆయనకు జిల్లా ఉపాధ్యక్ష పదవి దక్కడంపై పౌల్ట్రీ రైతులు హర్షం వ్యక్తం చేశారు. గంగాధర్ పౌల్ట్రీ రంగానికే పరిమితం కాకుండా ప్రజాసేవలోనూ తనదైన ముద్ర వేశారు. గతంలో గ్రామ పంచాయతీ కో–ఆప్షన్ సభ్యుడిగా, యామాపూర్ సహకార సంఘం డైరెక్టర్‌గా, వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం గంగాధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన అసోసియేషన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని పౌల్ట్రీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. రైతులందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ అసోసియేషన్ బలోపేతం చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో గ్రామానికి, రైతులకు మరింత సేవలందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

నీట్‌లో ప్రతిభ చాటిన మొహమ్మద్ అబూబకర్ సిద్ధిఖ్

- మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఘన సన్మానం



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజాకలం):– నీట్–యూజీ 2026 పరీక్షలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి, తెలంగాణ కన్వీనర్ కోటాలో నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మెరిట్ సీటు సాధించిన మొహమ్మద్ అబూబకర్ సిద్ధిఖ్‌ను మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రముఖ న్యాయవాది, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్ కుమారుడైన మొహమ్మద్ అబూబకర్ సిద్ధిఖ్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్‌తో పాటు పలువురు న్యాయవాదులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కృషి, పట్టుదలతో నీట్‌లో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమన్నారు. వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి, భవిష్యత్తులో మంచి వైద్యుడిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించడంతో పాటు పేదలు, సామాన్య ప్రజలకు సేవలందిస్తూ మెట్‌పల్లి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాసన్, ప్రవీణ్ రావు, కాంతిమోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, సోన భువనేశ్వర్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కోటగిరి వెంకటస్వామి, న్యాయవాదులు ఎల్ముల రాంబాబు, ఆలాల మధుసూదన్ రెడ్డి, తునికి వేణుగోపాల్, గజబింకర్ వెంకటేశ్, గిరిజాల గోపి, పుప్పాల భానుమూర్తి, తొగిటి రాజశేఖర్, తుల రాజేందర్, కట్కం వేణు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతాం

-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మారం, సెప్టెంబర్ 24 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రం లో పేదలకు పంపిణీ చేసిన భూములను పలువురు అక్రమంగా కొను గోలు చేసి రికార్డులు తారు మారు చేసి అనుభవిస్తు న్నారని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ తో పాటు అసైన్మెంట్ భూముల ఆక్రమణ పై పూర్తిస్థాయి లో విచారణ నిర్వహించి ఆర్థికంగా ఉన్న వారి వద్ద ప్రభుత్వ భూములు ఉంటే స్వాధీనం చేసుకొని మండలంలోని పేద ప్రజల కు పెంచుతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ధర్మారం మండలంలోని సర్వే నంబర్ 676 పై సమగ్ర విచారణ చేస్తున్నా మని ఈ సర్వే నంబర్ కు సంబంధించి ఓఆర్ సీ ఎప్పుడు ఇచ్చారని ఇనాం హక్కుదారులు ఎంత మంది ఉన్నారని ప్రొబిటెడ్ ల్యాండ్ ను పట్టా ల్యాండ్ గా ఎలా మార్చారని కోణా ల్లో విచారణ పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. కొంత మంది సంపన్నులు ఈ భూములు దక్కించుకోవడానికి కోర్టుల ను ఆశ్రయిస్తు న్నారని పేదల భూములు పేద ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ భూములు సర్వే చేయించి అర్హులైన పేదలందరికీ భూములు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మారం మండలం కేంద్రం లో జక్కన్నపల్లి తో పాటు ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని లేఔట్ చేసి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు జూఅందజేస్తామని మంత్రి తెలిపారు. పార్టీలు, కులాలకు సంబంధం లేకుండా నిజమైన పేదలకు డ్రా పద్ధతిలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ వివేక్ చేతుల మీదు గా త్వరలోనే ఏటీసీ (ఐటీఐ)పనులు ప్రారంభిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి లో ఏటీసీ నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మారం మండల సమగ్ర అభివృద్ధికి పలు ప్రణాళికలు తయారుచేసి 100 శాతం అభివృద్ధి జరిగే విధంగా ముందుకు సాగుతున్నమని మంత్రి తెలిపారు. మంత్రి వెంట ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రూప్ల నాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంజిత్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్‌దారుల అర్హత పరిశీలన

మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 24(ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్రాపూర్ అమ్మకపేట్ తిమ్మాపూర్ గ్రామాల్లో చేయూత పెన్షన్ దరఖాస్తుదారుల అర్హత పరిశీలనను మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల ఆర్థిక



స్థితిగతులు, రేషన్ కార్డు, వివిధ ధ్రువపత్రాలు ఇతర అర్హత పత్రాలను పరిశీలించి వివరాలను ధృవీకరించారు. అనంతరం అర్హతకు సంబంధించిన వివరాలను చేయూత యాప్‌లో నమోదు చేసి అప్‌లోడ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి మండలం లో సింగరేణి విద్యుత్ తెగిపడిన తీగ తగిలి రెండు బర్రెలు మృతి



బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, (ప్రజాకలం) ప్రతినిధి. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం శివాలయం ఎదుట తెగిపడి ఉన్న సింగరేణి విద్యుత్ తీగ తగిలి రెండు బర్రెలు మృతి చెందినట్లు భూదా కలాన్ గ్రామపంచాయతీ చెందిన పాయబోయిన రాయమలు, ఆవుల పర్వతాలు వాపోయారు. సింగరేణి నిర్లక్ష్యం పట్లే తమ బర్రెలు మృతి చెందాయని ఆరోపించారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...

బెల్లంపల్లి లొ టిఆర్పి జెండా ఎగురావేస్తాం...

బహుజన రాజ్యం తెస్తాం

- టిఆర్పి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి



బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 23, (ప్రజాకలం) ప్రతినిధి

తెలంగాణ లొ యేండ్లుగా అగ్రవర్ణాల రెడ్డీ, రావుల పాలన సాగుతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి అన్నారు. తెలంగాణ బహుజన రాజ్యాధికారం కొరకు తీన్మార్ మల్లన్న చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా కోణంపేట నుండి నెన్నెల,బెల్లంపల్లి, తాండూర్ మండల కేంద్రాల్లో బైక్ యాత్ర నిర్వహించామన్నారు.ముఖ్య అతిధి గా జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ పాలల్గొన్నారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ బెల్లంపల్లి లొ కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవడం వలన ప్రజలకు ఒరిగిందేం లేదని కాగా ఎమ్మెల్యే పై సొంత కార్యకర్తలు తిరుగుబాటు చేయడం విడ్డురంగా ఉందని విమర్శించారు.మండలాల్లో ఎమ్మెల్యే పేరుతో అగ్రవర్ణాల నాయకులు దోచుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో టీఆర్పీ జెండా ఎగుర వేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లొ తాండూర్ మండల అధ్యక్షులు అనిల్, నెన్నెల అధ్యక్షులు మహేష్, సోషల్ మీడియా ఇంచార్జి లతీఫ్, యువ నాయకులు నరేష్, బానేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకై విస్తృత ప్రచారం

ఎండపల్లి, సెప్టెంబర్ 24 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గుల్లకోట గ్రామ పంచాయతీ కార్యాలయం లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టిఓఎస్ఎస్) ద్వారా అందిస్తున్న ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ ప్రవేశాల కొరకు గుల్లకోట గ్రామం లో గురువారం రోజున విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గుల్లకోట జడ్పీహెచ్ఎస్ ఏ వన్ సెంటర్ పరిధిలో ఓపెన్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఇనుగుర్తి మునీందర్, ఏ వన్ కో–ఆర్డినేటర్ శనిగరపు రవి పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునీందర్ మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల చదువుకు దూరమైన వారు, డ్రాపౌట్స్ టి ఓ ఎస్ ఎస్ అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ విద్యను కొనసాగించాలని కోరారు. అనంతరం గుల్లకోట గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యం లో ఓపెన్ ప్రవేశాల పోస్టర్ల ను ఆవిష్కరించి, గోడలపై అతికించారు. గ్రామం లోని ప్రజలకు, యువతకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రవేశాల అర్హతలు, దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమార్, అరిగెల రవి, వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలం
శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026

ద్రవ్యోల్బణం పెరుగుదలతో సామాన్యుడు బెంబేలు

ఇంట్లో వంటగది ఖర్చు పెరిగిందంటే అది కేవలం ఒక కుటుంబ సమస్య కాదు. దేశ ఆర్థిక వ్యవస్థలోని సరఫరా బలహీనతకు అది ప్రత్యక్ష సంకేతం. ఆహార ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి వినియోగదారుడి నెలవారీ బడ్జెట్‌ను దెబ్బతీయడమే కాకుండా రైతు ఆదాయాన్నీ అనిశ్చితిలోకి నెడుతుంది. తాజా గణాంకాలు ఈ సమస్య తీవ్రతను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరల్లో కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపే మార్పులు కనిపిస్తున్నాయి. సెప్టెంబర్ 18, 2026న దేశవ్యాప్తంగా సగటు రిటైల్ ధరలను పరిశీలిస్తే కిలో బియ్యం రూ. 46.26, గోధుమలు రూ. 31.77, కందిపప్పు రూ. 124.43, మినపప్పు రూ. 122.68, పల్లీ నూనె రూ. 209.31, ఆవ నూనె రూ. 202.07గా ఉన్నాయి. కూరగాయల్లో కిలో ఉల్లి రూ. 53.86, టమాటా రూ. 39.09, బంగాళాదుంప రూ. 22.97గా నమోదయ్యాయి. అయితే అసలు ఆందోళన ధరల స్థాయికంటే వాటి అస్థిరత. ఆగస్టులో ఉల్లి ధర గత ఏడాదితో పోలిస్తే 48.27 శాతం, వెల్లుల్లి 43.60 శాతం, అల్లం 73.82 శాతం పెరిగాయి. అదే సమయంలో టమాటా 31.09 శాతం, బంగాళాదుంప 13.14 శాతం తగ్గాయి. అంటే ఒక కూరగాయ ధర ఒక్కసారిగా పెరుగుతుంటే మరొకటి పడిపోతోంది. ఆగస్టులో ఆహార ద్రవ్యోల్బణం 5.95 శాతంగా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో అది 6.13 శాతానికి చేరడం ఈ ధరల ఒత్తిడి కుటుంబాల వంటగదిపై ఎంత ప్రభావం చూపుతోందో సూచిస్తోంది. ఆగస్టు 2026లో దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జూలైలో ఇది 4.45 శాతం. అయితే ఆహార ద్రవ్యోల్బణం 5.52 శాతం నుంచి ఏకంగా 5.95 శాతానికి పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ద్రవ్యోల్బణం 6.13 శాతం కాగా, పట్టణ ప్రాంతాల్లో 5.64 శాతంగా నమోదైంది. అంటే ధరల ఒత్తిడి సామాన్య కుటుంబాలపై నేరుగా పడుతోంది. ఆహార ధరల అస్థిరతకు వాతావరణ మార్పులు, వర్షపాతం హెచ్చుతగ్గులు, పంటల ప్రాంతీయ కేంద్రీకరణ, నిల్వ సదుపాయాల కొరత, రవాణా సమస్యలు, మధ్యవర్తిత్వ వ్యవస్థలోని లోపాలు ప్రధాన కారణాలు. ముఖ్యంగా టమాటా, ఉల్లి, బంగాళాదుంపల ధరలు తరచూ భారీగా మారుతున్నాయి. ఆర్థిక సర్వే ప్రకారం, 2024లో టమాటా ధరలు జూలైలో కిలోకు సుమారు రూ. 67కు చేరగా, ఉల్లి ధరలు నవంబర్‌లో సుమారు రూ. 56కు పెరిగాయి. టమాటా సమస్యకు మరో ప్రత్యేక కారణం ఉంది. సరిగ్గా నిల్వ చేసినా తాజా టమాటాకు సాధారణంగా ఒకటి నుంచి రెండు వారాలే నిల్వ సామర్థ్యం ఉంటుంది. ఉత్పత్తి కొన్ని రాష్ట్రాల్లో అధికంగా కేంద్రీకృతమై ఉండటంతో అక్కడ వాతావరణం లేదా రవాణాలో అంతరాయం ఏర్పడితే దేశవ్యాప్తంగా ధరలు ప్రభావితమవుతున్నాయి. అందువల్ల ధరలు పెరిగిన ప్రతిసారీ దిగుమతులు, ఎగుమతుల ఆంక్షలు, నిల్వల విడుదల వంటి తాత్కాలిక చర్యలకే పరిమితం కాకూడదు. పంటల వైవిధ్యీకరణ మొదటి అడుగు కావాలి. అధిక ధరలు వస్తున్న పంటలను రైతులు ఒక్కసారిగా భారీగా సాగు చేసి, తదుపరి ఏడాది అధిక ఉత్పత్తితో ధరలు కుప్పకూలే పరిస్థితి రాకుండా ప్రాంతీయ పంట ప్రణాళిక అవసరం. రెండోది నిల్వ సామర్థ్యాన్ని విస్తరించాలి. గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ గిడ్డంగులు, శీతల గిడ్డంగులు, చిన్నస్థాయి ప్రాసెసింగ్ కేంద్రాలు పెరగాలి. రైతు పంటను వెంటనే తక్కువ ధరకు అమ్మాల్సిన అవసరం లేకుండా నిల్వ చేసుకునే అవకాశం ఉంటే ధరల చక్రం కొంత స్థిరపడుతుంది. మూడోది రవాణా వ్యవస్థను ఆధునీకరించాలి. ఉత్పత్తి అధికంగా ఉన్న ప్రాంతాల నుంచి కొరత ఉన్న ప్రాంతాలకు వేగంగా పంట చేరేలా రైలు, రహదారి, శీతల రవాణా వ్యవస్థలను అనుసంధానించాలి. పాడైపోయే పంటల్లో నష్టాన్ని తగ్గించడం ధరల నియంత్రణలో కీలకం. నాలుగోది రైతు–వినియోగదారుడి మధ్య దూరాన్ని తగ్గించాలి. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రత్యక్ష మార్కెట్లు, డిజిటల్ వ్యవసాయ మార్కెట్లు, స్థానిక ప్రాసెసింగ్ కేంద్రాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. రైతుకు మెరుగైన ధర, వినియోగదారుడికి సహేతుకమైన ధర–ఈ రెండింటినీ కలిపే సరఫరా వ్యవస్థే లక్ష్యంగా ఉండాలి. ఆహార ధరల స్థిరత్వం కోసం ముందస్తు అంచనా వ్యవస్థను కూడా బలోపేతం చేయాలి. వర్షపాతం, సాగు విస్తీర్ణం, పంట దిగుబడి, నిల్వలు, మార్కెట్ ధరల ఆధారంగా ముందుగానే కొరతను గుర్తించి చర్యలు చేపట్టాలి. ధరలను నియంత్రించడం మాత్రమే పరిష్కారం కాదు; ధరలు తీవ్రంగా మారడానికి కారణమయ్యే వ్యవస్థను మార్చడమే శాశ్వత పరిష్కారం. రైతుకు స్థిరమైన ఆదాయం, వినియోగదారుడికి అందుబాటు ధర, మార్కెట్‌కు నిరంతర సరఫరా–ఈ మూడు లక్ష్యాలు ఒకేసారి నెరవేరినప్పుడే ఆహార ద్రవ్యోల్బణానికి నిజమైన పరిష్కారం లభిస్తుంది. దేశ ఆహార భద్రత కేవలం ధాన్యం నిల్వలతో కాదు; స్థిరమైన ధరలతోనే సంపూర్ణమవుతుంది.

- సి.హెచ్. ప్రతాప్

రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

- నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల/బీర్‌పూర్, ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో చేపట్టిన రీ సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం బీర్‌పూర్ మండలం మోతి నగర్, డొంకేశ్వర్ గ్రామాల్లో జరుగుతున్న నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే, ఎంజాయ్‌మెంట్ రీ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేయాల్సి ఉంది, ఎన్ని రోజుల్లో పనులు పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల భూ విస్తీర్ణం, సర్వే నంబర్ల వారీగా చేపడుతున్న పనులపై ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని తెలిపారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తొలుత గ్రామ సరిహద్దులను లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు కలిసి నిర్ధారిస్తారని, అనంతరం రైతుల వారీగా రీ సర్వే నిర్వహిస్తారని వివరించారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్‌మెంట్ రీ సర్వే కొనసాగుతోందని, నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

అనంతరం బీర్‌పూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండుతున్న భోజనం, కిచెన్, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల బోధన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మధుసూదన్, తహసీల్దార్, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ రహిత రాష్ట్రంగా మార్చడమే ధ్యేయం

- సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి
- గాయత్రి కళాశాలలో ఎన్ఎస్ఎస్ దిశోత్సవం



పెద్దపల్లి:సెప్టెంబర్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణను టీబీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా గాయత్రి కళాశాల యాజమాన్యం,సిబ్బంది, విద్యార్థులు ముందుండాలని సీనియర్ టీబీ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి పిలుపునిచ్చారు.పట్టణంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డేను పురస్కరించుకుని గురువారం నిర్వహించిన టీబీ వ్యాధి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న నివారణ చర్యల్లో భాగంగా గతంలో టీబీ మందులు వాడినవారు,వారి కుటుంబ సభ్యులు,60 ఏళ్ల పైబడినవారు,లోపపోషణ ఉన్నవారు,ధూమపానం లేదా మద్యపాన అలవాటు ఉన్నవారు,అలాగే 15 రోజులకు మించి తేమడతో కూడిన దగ్గు,జ్వరం ఉన్నవారు నేరుగా ఎక్స్రే,కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్ మాట్లాడుతూ ఉన్నత విద్యతో పాటు సమాజ సేవ,నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని,నేను కాదు-నువ్వు అనే నినాదంతో ముందడుగు వేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.ఎ.సమద్‌ను విద్యార్థులు ఘనంగా సన్మానించగా, కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్,అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన వేడుకల్లో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

- పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, సెప్టెంబర్ 24 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని కొత్తపేట గ్రామం లో బుధవారం రోజున రాత్రి 11:00 గంటలకు గణేష్ నిమజ్జన వేడుకల్లో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. కొత్తపేట గ్రామానికి చెందిన కొప్పుల రాజశేఖర్ వయసు 23 సంవత్సరాలు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల్లోకి వెళితే గణేష్ నిమజ్జన కార్యక్రమం లో భాగంగా సౌండ్ బాక్స్ లకు విద్యుత్ సరఫరా చేయుటకు కరెంటు వైర్ల కు కర్ర తో సర్వీస్ వైరు వేసి సరి చేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ కు గురై కొప్పుల రాజశేఖర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న సమయం లో యువకుడు మృతి చెంద డంతో కొత్తపేట గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన కుటుంబ సభ్యుల



ను పరామర్శించి తన ప్రాగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటా మని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

మంత్రి వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ మాసం సందర్భంగా
విద్యార్థులకు క్విజ్ పోటీలు



గొల్లపల్లి, సెప్టెంబర్ 24: ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండల సెక్టార్ పరిధిలోని చందోలి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పౌష్టికాహారం, రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కిశోర బాలికలకు రక్తహీనతకు సంబంధించిన కారణాలు, నివారణ చర్యలు, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా నస్రీన్, సూపర్‌వైజర్ జానకి, అంగన్వాడీ టీచర్లు గంగలక్ష్మి, ప్రేమలత, ఆశ, రాజేశ్వరి, తల్లులు, గర్భిణులు, బాలింతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు ఉన్నా ఇంటి నిర్మాణానికి అడ్డంకులు

- న్యాయం చేయకపోతే ఆత్మహత్యే శరణ్యం బండి రాధిక



పెద్దపల్లి:సెప్టెంబర్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) మున్సిపల్ అధికారుల అనుమతులతో,నిబంధనలకు లోబడి ఇంటి నిర్మాణం చేపడుతున్న తమను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బండి రాధిక ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధి ముసుగులో ఓ వ్యక్తి అంగబలం,అధికార బలంతో తమపై బెదిరింపులకు దిగుతున్నారని ఆమె ఆరోపించారు.?బాధితురాలు బండి రాధిక తెలిపిన వివరాల ప్రకారం..సుల్తానాబాద్ పట్టణ పరిధిలోని గణేష్ నగర్ అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న 250.50 గజాల స్థలాన్ని 2024లో భూసారపు రాజలింగు వద్ద ఆమె కొనుగోలు చేశారు.పాత ఇంటిని విక్రయించి, మున్సిపాలిటీ నుంచి ఆన్‌లైన్ ద్వారా సక్రమంగా అనుమతులు పొందిన తర్వాతే కొత్త ఇంటి నిర్మాణం ప్రారంభించారు.కాగా, నిర్మాణంలో భాగమైన కాంపౌండ్ వాల్ పనులను సదరు వ్యక్తి తన పలుకుబడిని ఉపయోగించి అడ్డుకున్నారని,తమకు పేదలకు ఒక న్యాయం,పెద్దలకు మరొక న్యాయమా అని ఆమె ప్రశ్నించారు.నిబంధనల ప్రకారం 30 ఫీట్ల సెట్‌బ్యాక్ వదిలినప్పటికీ,ఇంకా జాగ కావాలంటూ వేధిస్తున్నారని వాపోయారు.?ఈ విషయమై ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎటువంటి న్యాయం జరగలేదని రాధిక ఆవేదన చెందారు. నిబంధనల ప్రకారమే పనులు జరుగుతున్నందున,అధికారులు చొరవ తీసుకుని తమ ఇంటి నిర్మాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని బాధితురాలు కన్నీటిపర్యంతమయ్యారు.

ఆధార్ సేవల్లో పారదర్శకత పాటించాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి:సెప్టెంబర్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో ఆధార్ సేవలు పారదర్శకంగా,నిబంధనల ప్రకారం అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములుతో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ' సమావేశాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నూతన ఆధార్ నమోదులు,మాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్లను జాప్యం లేకుండా వేగవంతం చేయాలన్నారు.మహిళా శిశు సంక్షేమ, పోస్టల్ శాఖలు సమన్వయంతో పని చేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.నిబంధనలు పాటించని,డేటా సేకరణలో నిర్లక్ష్యం వహించే కేంద్రాలు,ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయడమే కాకుండా,అవసరమైతే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు.ప్రతి మూడు నెలలకోసారి ఈ కమిటీ సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ రత్నాకర్,ఈడీఎం కవిత,వివిధ జిల్లాల అధికారులు,పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో పెండింగ్ కేసుల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల



పెద్దపల్లి:సెప్టెంబర్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

న్యాయస్థానాల చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతూ విలువైన సమయాన్ని,ధనాన్ని వృథా చేసుకోకుండా మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను వేగంగా,ఉచితంగా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల సూచించారు.గురువారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ పూర్వం గ్రామాల్లోని రచ్చబండల వద్ద పెద్దల సమక్షంలో తగాదాలను చర్చించి సామరస్యంగా పరిష్కరించుకునే సాంప్రదాయ విధానమే ఈ మధ్యవర్తిత్వమని ఆమె పేర్కొన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఇరుపక్షాల భావాలను,సమస్య తీవ్రతను సమగ్రంగా అర్థం చేసుకుని అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపడానికి జిల్లాలో ప్రత్యేక శిక్షణ పొందిన 20 మంది న్యాయవాదులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.ముఖ్యంగా వాహన ప్రమాద నష్టపరిహారాలు,ఆస్తి వివాదాలు, పౌర సంబంధిత దావాలలో ఇరువర్గాలను ఒకేచోట కూర్చోబెట్టి మాట్లాడటం ద్వారా వివాదాలను శాశ్వతంగా ముగించవచ్చన్నారు.రాజీ మార్గం ద్వారా పరిష్కారం కుదిరితే ఇరువర్గాల మధ్య సామరస్య పూర్వక సంబంధాలు నెలకొంటాయని,ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఈ సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు.రాజీపడదగ్గ పౌర,నేరపూరిత వివాదాలు ఉన్న ప్రజలు పెద్దపల్లి న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్,అదనపు న్యాయమూర్తి వంగర భవాని,కోర్టు సూపరింటెండెంట్లతో కలిసి మధ్యవర్తిత్వ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం

- ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి:సెప్టెంబర్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును మరింత విస్తరించేందుకు రైతులు ముందుకు రావాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆయిల్‌పామ్ తాజా గెలల ధర మెట్రిక్ టన్నుకు రూ. 24,025గా నమోదైందని,ఇది రైతులకు ఎంతో ప్రోత్సాహకరమైన ధర అని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని,ఇప్పటికే సాగు చేస్తూ విజయం సాధించిన రైతుల తోటలను సందర్శించి వారి అనుభవాలను తెలుసుకోవాలని సూచించారు.రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నాణ్యమైన మొక్కల సరఫరా, నాలుగేళ్ల పాటు తోట నిర్వహణ,అంతర పంటలకు ఆర్థిక సహాయంతో పాటు డ్రిప్ నీటిపారుదల వ్యవస్థపై భారీ రాయితీలు అందిస్తోందని వివరించారు.ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులు,మహిళా రైతులకు ఈ సాగుపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అయితే తగినంత భూమితో పాటు నిరంతర నీటి వసతి ఉన్న రైతులు మాత్రమే ఈ సాగును ఎంచుకోవాలని సూచించారు.ఆసక్తి కలిగిన రైతులు తమ పరిధిలోని ఉద్యానవన విస్తరణ అధికారులు,ఉద్యానవన అధికారులు లేదా ఆయిల్‌పామ్ క్షేత్రస్థాయి సిబ్బందిని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.




అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛను అందాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి:సెప్టెంబర్ 24:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యటించారు.గ్రామంలో చేయూత పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి జరుగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన తీరును పరిశీలించారు.అర్హులైన లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు సకాలంలో అందాలనే ఉద్దేశంతోనే ఈ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడం జరిగిందని తెలిపారు.దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా,పూర్తిగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి ప్రభుత్వం నుంచి అందవలసిన చేయూత పెన్షన్ అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సుల్తానాబాద్ తహశీల్దార్ యం.డి బషీరుద్దీన్,ఎం.పీ.డీవో దివ్యదర్శన రావు,పంచాయతీ కార్యదర్శి,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఎల్వత్ పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలి: డిఈఓకు విజ్ఞప్తి



తానూర్, సెప్టెంబర్ 24(ప్రజా కలం): ఎల్వత్ పాఠశాలకు అదనపు తరగతి గదులు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా విద్యాధికారికి రాజ్‌కుమార్ పటేల్, దిగంబర్ పాటిల్ విజ్ఞప్తి పత్రం అందజేశారు. నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని ఎల్వత్ ఎంపీపీఎన్ పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు 67 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే పాఠశాలలో ఒకే గది ఉండటంతో బోధనకు తీవ్ర ఇబ్బందిగా మారింది. మౌలిక వసతులు కల్పించి, వెంటనే రెండు అదనపు తరగతి గదులు నిర్మించాలని వారు అధికారులను కోరారు.

ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన కంటే చెన్నారావు

- సీపీ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న కంటే చెన్నారావు

- విధి నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



తల్లాడ సెప్టెంబర్ 23, ప్రజా కలం న్యూస్ తల్లాడ పిఎస్ నందు హెడ్ కానిస్టేబుల్ గా గత నాలుగు సంవత్సరాలు గా విధులు నిర్వహించిన కంటే చెన్నారావు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతి జాబితాలో ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు,ఆమేరకు ఖమ్మం జిల్లా సిపి సునీల్ దత్ చేతుల మీదుగా పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు. పదోన్నతి పొందిన చెన్నారావ్ మాట్లాడుతూ ఇంతకాలం నా విధి నిర్వహణలో సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణకు,తోటి కానిస్టేబుల్ లకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

వృద్ధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- వృద్ధులను ప్రేమ, గౌరవంతో చూసుకోవాలి

- వృద్ధులను ప్రేమ, గౌరవంతో చూసుకోవాలి.నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 24:
అంతర్జాతీయ వృద్ధుల వారోత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధులను నిర్లక్ష్యం చేయకుండా ప్రేమ, ఆప్యాయతతో చూసుకోవాలని సూచించారు. వృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం చట్టరీత్యా శిక్షార్హమని, వారి సంరక్షణ, గౌరవం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
వృద్ధుల హక్కులు, సంక్షేమంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. వయోవృద్ధులకు కుటుంబ సభ్యులు అండగా నిలిచి, వారికి భద్రతతో కూడిన గౌరవప్రదమైన జీవనాన్ని అందించేందుకుసహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సాయి శివాని, జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం, జీడీఎంహెచ్ఓ శ్రీనివాసులు, అదనపు డీఎంహెచ్ఓ శశికాంత్, డీఐఓ శంకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

కొత్తగా కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరాలని ఆదేశం

- అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 24: కొత్తగా కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరని 81 మంది ఉపాధ్యాయులు వెంటనే తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ సూచించారు.ఈ మేరకు గురువారం ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, విధుల్లో చేరని ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగా పోస్టింగ్ పొందిన స్థానాల్లో విధుల్లో చేరని ఉపాధ్యాయులను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంటనే రిలీవ్ చేసి, వారు తమకు కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరేలా చూడాలని సూచించారు.ఉపాధ్యాయుల రిలీవింగ్, జాయినింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, కొత్తగా కేటాయించిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు వెంటనే విధుల్లో చేరేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.



గోదావరి పుష్కరాలకు ముందే కోటిలింగాలలో పనులు పూర్తి చేస్తాం

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- పుష్కర ఘాట్లు, ఆలయ పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



వెల్గటూర్, సెప్టెంబర్ 24, ప్రజాకలం, ప్రతినిధి :
గోదావరి పుష్కరాలకు ముందే కోటిలింగాలలో ఆలయ నిర్మాణంతో పాటుగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా, వెల్గ టూర్ మండలంలోని కోటిలింగాలలో నూతనంగా నిర్మించ నున్న కోటేశ్వరస్వామి ఆలయానికి, అక్కడ చేయనున్న వివిధ రకాల అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027లో రానున్న గోదావరి పుష్కరాలకు బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించెందుకోసం ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలిపారు. గోదావరి పుష్కర పనులల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గానికి ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటన సందర్భంగా మరొక రూ. 81కోట్లు కేటాయించాలని కోరగా వాటిని కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాల ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 10 కోట్లు కేటాయించిందని అన్నారు. గోదావరి ఒడ్డున పుష్కర ఘాట్ల నిర్మాణానికి రూ. 16.13 కోట్లతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన ఈ పనులు 2027 ఫిబ్రవరి 29 లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తల్లిదండ్రులు, వయోవృద్ధులు, దివ్యాంగుల వారోత్సవాల పోస్టర్ ను మంత్రి కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు.

విద్యాశాఖ అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయుల నిరసన

తక్షణమే విధుల నుండి తొలగించాలి -మహేష్ గౌడ్



గొల్లపల్లి సెప్టెంబర్ 24 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు బి.ప్రశాంత్ ఆత్మహత్యయత్నానికి కారణమైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. గత రెండు రోజుల క్రితం ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడు ప్రశాంత్ కు ఉపాధ్యాయులు మద్దతు గా నిలిచి కాంప్లెక్ సమావేశం సందర్భంగా మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పాఠశాల ఆవరణలో ఎస్.జి.టి ఉపాధ్యాయులు నిరసన చేపట్టి ఉపాధ్యాయుని ఆత్మహత్యయత్నానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా కారణమైన అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించి క్రిమినల్ కేసులు పెట్టి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్.జి.టి జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి మహేష్ గౌడ్ మాట్లాడుతూ బాధితుడు రాసిన సూసైడ్ నోట్, వాట్సప్ సందేశాలను,పాఠశాల తనిఖీ రిజిస్ట్రార్ ,తోటి ఉపాధ్యాయులు వాగ్మూలలను పరిగణలోకి తీసుకుని నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. మద్దతుగా నిలిచిన ఉపాధ్యాయుల పై భవిష్యత్తులో బదిలీల ,మెమోలు పేరుతో కక్ష సాధింపు చర్యలు తీసుకోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఉపాధ్యాయులకు వేధింపులు లేకుండా ప్రశాంతంగా ఆత్మగౌరవంతో పనిచేసుకునే వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, శ్రీనివాస్, మురళి,స్వాతి,స్వామ్య,నవనీత, ఆదిత్య,రాజశేఖర్, తిరుపతి, శ్వేత,శ్రీలత,సుజాత, చైతన్య, దుర్గాదేవి, మాధవి,స్వప్న, జయ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

వాగుల ఉద్ధృతిపై అధికారుల అప్రమత్తత

- బిల్లుపాడు, రామచంద్రపురం, గొల్లగూడెం ప్రాంతాల్లో ముందస్తు చర్యలు



తల్లాడ, సెప్టెంబర్ 24 ప్రజా కలం న్యూస్
తల్లాడ మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వాగులు ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. బిల్లుపాడు, రామచంద్రపురం, గొల్లగూడెం ప్రాంతాల్లో వాగుల ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. వాగుల వద్ద రాకపోకలు సాగించకుండా రహదారులపై వాహనాలను అడ్డంగా ఏర్పాటు చేసి ప్రజలు, వాహనాలు రాకపోకలు చేయకుండా నియంత్రించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీవో శ్రీహరికృష్ణ మాట్లాడుతూ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం పెరిగే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని, వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో రాకపోకలను నియంత్రిస్తున్నామని, అధికారులు ఏర్పాటు చేసిన అడ్డంకులను తొలగించి ప్రయాణించవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.వాగుల ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పరిస్థితులకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకట గిరి సర్పంచ్ దీవెల వెంకటేశ్వర రావు, ఉపసర్పంచ్ రుద్రాక్ష రామక్రిష్ణ చారి,ఎంపీడీఓ సూపరిడెంట్ మేడమ్, బిల్లుపాడు పంచాయతీ కార్యదర్శి సాయి, గొల్లగూడెం సెక్రటరీ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి - తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచన



తల్లాడ సెప్టెంబర్ 24, ప్రజా కలం న్యూస్
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న కారణంగా ఈదురుగాలులు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో తల్లాడ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.
మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు వెళ్లవద్దని, వర్షాలు,గాలుల తీవ్రత ఉన్న సమయంలో చెరువులు,వాగులు, కాలువలు,నీటి ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.అదేవిధంగా వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలు,ట్రాన్స్‌ఫార్మర్ల సమీపానికి వెళ్లవద్దని హెచ్చరించారు. అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దని, అవసరమైన వస్తువులను ముందుగానే సమకూర్చుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు.మండలంలోని మారుమూల ప్రాంతాల్లో ఎక్కడైనా వరదలు, రహదారులపై నీటి ప్రవాహం,చెట్లు విరిగిపడటం, విద్యుత్ సమస్యలు లేదా ఇతర విపత్తుకర పరిస్థితులు ఏమైనా ఎదురైతే ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే తల్లాడ పోలీస్ కు సమాచారం అందించాలని.ఎస్సై వెంకటకృష్ణ కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా తల్లాడ పోలీస్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

గణపయ్యకు ఘనంగా వీడ్కోలు

మల్లాపూర్, సెప్టెంబర్ 24 (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైశ్య సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపయ్యకు వీడ్కోలు పలికారు.
ఈ సందర్భంగా వాసవి మాత ఆలయంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో మొగిలిపేటకు చెందిన ర్యాగల్ల వెంకటేశ్వర్-గౌతమి దంపతులు రూ.25,116లకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం గణేశుడి ప్రతిమను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. సంఘ సభ్యులు సంప్రదాయ కోలాటాలతో సందడి చేయగా, నాయకులు, సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి:- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ సెప్టెంబర్ 24(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
గోదావరి పుష్కరాలకు బాసరకు వచ్చే భక్తులందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసరలో పుష్కరాల పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల పార్కింగ్, వీఐపీ, వీవీఐపీ ల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మించనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల రాకపోకల సామర్థ్యానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను ఆయా మార్గాలవారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. భక్తుల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని చెప్పారు. అనంతరం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బోసి గ్రామంలో కర్ర వినాయకునికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు



నిర్మల్ సెప్టెంబర్ 24 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) : తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక ఉత్సవాలు మొత్తం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. పండుగలన్నీ కలిసిమెలసి జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

తల్లాడ శ్రీకృష్ణ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ గణేష్ నిమజ్జన శోభాయాత్ర

రూ.6667 లకు లడ్డూ పాట పాడుకున్న దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి

రూ.4116 లకు హుండీ పాట దక్కించుకున్న బొడ్డు మల్లయ్య

30 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన మొక్క రాంబాబు దంపతులు



తల్లాడ సెప్టెంబర్ 24, ప్రజా కలం న్యూస్ : తల్లాడ పట్టణంలో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జన శోభాయాత్ర భక్తిశ్రద్ధలు, ఉత్సాహోత్సాహాల మధ్య అర్ధరాత్రి వరకు వైభవంగా కొనసాగింది. గణనాథుని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా, పట్టణ పురవీధులు గణేష్ నామస్మరణతో మార్మోగాయి. శోభాయాత్రలో భాగంగా నిర్వహించిన లడ్డూ పాటను దగ్గుల శ్రీనివాసరెడ్డి రూ.6667 లకు పాడుకున్నారు. అలాగే హుండీ పాటను బొడ్డు మల్లయ్య రూ.4116 లకు పాడుకున్నారు. వేలం పాటల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఉత్సవ వాతావరణం మరింత సందడిగా మారింది. అదేవిధంగా మొక్క రాంబాబు దంపతులు సుమారు 30 మంది మహిళలకు చీరలను పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం భక్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ గణేశుని శోభాయాత్రలో భక్తులు,మహిళలు, యువత,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ముందుకు సాగారు. పాటలు,భక్తి నినాదాలు, సందడితో శోభాయాత్ర అర్ధరాత్రి 2 గంటల వరకు కొనసాగింది. అనంతరం గణనాథుని విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో స్థానిక తల్లాడ చెరువులో నిమజ్జనం చేశారు. దీంతో శ్రీకృష్ణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలకు ఘనంగా ముగింపు పలికారు.



గ్రామ పంచాయతీ ప్రణాళికలు

గ్రామ వారిగా రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 24:

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు గ్రామ పంచాయతీ వారిగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఏర్పడే వర్షాభావం, నీటి కొరతను ముందుగానే అంచనా వేసి ఎదుర్కొనేలా ప్రణాళికలు రూపొందించాలని, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.వి.బి.జి. రామ్‌జీ పనుల కింద గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పనపై బాలానగర్, హన్వాడ, గండీడ్, మహబూబ్‌నగర్, మహమ్మదాబాద్, మిడ్జిల్, నవాబ్‌పేట్ మండలాల సర్పంచులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1 నుంచి 2027 జూన్ వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడే పనులను గుర్తించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభల్లో ప్రణాళికలను ప్రజల ముందుంచి ఆమోదం పొందిన అనంతరం పనులను అమలు చేయాలని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని నీటి భద్రతకు ప్రాధాన్యం

వర్షపాతం అస్థిరత, వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాలపై పడే ప్రభావాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా చెక్‌డ్యామ్‌లు, ఫామ్ పాండ్లు, పర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ నిర్మాణాలు, రీచార్జ్ బోర్‌వెల్లు, సోక్‌పిట్లు వంటి పనులను అవసరమైన ప్రాంతాల్లో చేపట్టాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల రీచార్జ్, వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం పెంపు, పంటల వైవిధ్యీకరణ వంటి అంశాలను ప్రణాళికల్లో భాగం చేయాలని సూచించారు.

నాలుగు ప్రధాన రంగాలకు ప్రాధాన్యం

వి.బి.జి. రామ్‌జీ ప్రణాళికల్లో నీటి సంరక్షణ, మౌలిక వసతుల కల్పన, జీవనోపాధి అభివృద్ధి, వర్షాభావ పరిస్థితుల నివారణ అనే నాలుగు ప్రధాన రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల భవనాలు, ప్రహరీ గోడలు, అంగన్‌వాడీ భవనాలు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు వంటి మౌలిక అవసరాలను గుర్తించి ప్రణాళికలో చేర్చాలని సూచించారు. ఫామ్ పాండ్లను కేవలం నీటి నిల్వకు మాత్రమే కాకుండా, స్థానిక వరిస్థితులకు అనుగుణంగా చేపల పెంపకం, పశు పోషణ వంటి జీవనోపాధి కార్యక్రమాలకు ఉపయోగపడేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. వ్యవసాయంలో పంటల వైవిధ్యీకరణ, ఉద్యానవన పంటలకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పశుపోషణకు అవసరమైన షెడ్లు, పశు గ్రాసం పెంపకం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాల సమయంలో వరదలు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కాలువలు, చెరువులు, కుంటలు, ఫీల్డ్ ఛానళ్ల అభివృద్ధికి అవసరమైన పనులను ముందుగానే గుర్తించాలని తెలిపారు.

గ్రామాల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు

ప్రతి గ్రామానికి ఒకే విధమైన ప్రణాళిక కాకుండా, ఆయా గ్రామాల భౌగోళిక పరిస్థితులు, నీటి లభ్యత, వ్యవసాయ అవసరాలు, వర్షాభావ ప్రభావం, ప్రజల సమన్యలకు అనుగుణంగా పనులను ఎంపిక చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.జి.పి.డి.పి., జిసాప్ తదితర ప్రణాళికల్లో ఇప్పటికే గుర్తించిన పనులతో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికను అనుసంధానం చేసి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని నూచించారు. ప్రణాళిక రూపకల్పనకు ముందు బేస్‌లైన్ డేటా, సోషల్ మ్యాపింగ్, రిసోర్స్ మ్యాపింగ్ నిర్వహించాలని తెలిపారు. గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ భవనాలు, చెరువులు, కుంటలు, కాలువలు, ఎత్తైన మరియు లోతట్టు ప్రాంతాలను మ్యాప్‌లో గుర్తించి, ఆయా ప్రాంతాలకు అవసరమైన మౌలిక వసతులు, నీటి సంరక్షణ, వర్షపు నీటి నిర్వహణ పనులను గుర్తించాలని సూచించారు.

మూడేళ్ల దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలి

2027 జూన్ వరకు అవసరమైన పనులతో పాటు తదుపరి మూడు సంవత్సరాలకు సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళికను కూడా రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను ఈ నెల 30వ తేదీలోగా సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ప్రణాళికలు కేవలం అధికారిక ప్రక్రియగా కాకుండా గ్రామాల వాస్తవ అవసరాలకు అనుగుణంగా, కొలిచే ఫలితాలు వచ్చేలా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా నీటి సంరక్షణ, వర్షాభావ నివారణ పనుల్లో ప్రజలు, రైతులను భాగస్వాములను చేసి అవగాహన కల్పించాలని సర్పంచులకు సూచించారు. మంచి పనితీరు కనబరిచే గ్రామ పంచాయతీలను గుర్తించి ప్రోత్సహిస్తామని, ఉత్తమంగా పనిచేసే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

సమన్వయంతో సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభల్లో గ్రామాభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించి అవసరమైన తీర్మానాలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టే విధానాలపై సర్పంచులు, పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పించడమే శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఫ్‌ఏలు, టీఏలు, వి.బి.జి. రామ్‌జీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన పావని కన్నుమూత

- డాక్టర్ కావాలన్న కల నెరవేరకముందే మృత్యువు ఒడిలోకి.. అయిజలో విషాదం

గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 24 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మున్సిపాలిటీ 9వ వార్డు మాలపేట కాలనీకి చెందిన మాల పావని (20) గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు సోదరుడు మాల చింతలన్న కుమార్తె పావని. కష్టపడి చదివిన పావని ఇటీవలే ఎంబీబీఎస్ సీటు సాధించారు. వైద్య విద్యను అభ్యసించి భవిష్యత్తులో డాక్టర్‌గా ప్రజలకు సేవ చేయాలనే కలలు కన్నారు. అయితే ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆనందం కుటుంబంలో పూర్తిగా నిలవకముందే అనారోగ్యంతో ఆమె మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. చిన్న వయసులోనే పావని మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. మాలపేట కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు అయిజ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పావని మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు(క్రీడలు) ఏపి జితేందర్ రెడ్డి

- పాలమూరు ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం

- వారి ఆశయాల సాధనకు కృషి చేస్తాం: ఏపి జితేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 24:

పాలమూరు ప్రాంత హక్కులు, అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా ఉద్యమించిన ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రాంత అభివృద్ధి కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పాలమూరు ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాలమూరు ప్రాంతం నుంచి అనేక మంది ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, వారి పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాలమూరు ప్రాంతం అభివృద్ధి చెందితేనే ఇక్కడి ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని, సాగునీరు, ఉపాధి, విద్య, వైద్యం, క్రీడలు తదితర రంగాల్లో ప్రాంతానికి మరింత ప్రాధాన్యత దక్కేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారుల ఆశయాలను గౌరవిస్తూ పాలమూరు సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుల సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఏపి జితేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు పాలమూరు ఉద్యమకారులను ఆత్మీయంగా కలుసుకుని వారి అనుభవాలను, ఉద్యమ జ్ఞాపకాలను ఆయన తెలుసుకున్నారు. ఉద్యమకారులతో కలిసి పాలమూరు భవిష్యత్ అభివృద్ధిపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి ప్రొఫెసర్ కోదండరామ్ , మాజీ ఎం ఎల్ సి రాములు నాయక్ , వీసీ శ్రీనివాస్ , రిజిస్టర్ రమేష్ , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి , పిడమర్తి రవి , సతీష్ , చంద్ర నాయక్ , అన్వర్ పాషా, రహీమ్ , పలువురు పాలమూరు.ఉద్యమకారులు,ఉద్యమ నేతలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ట్రస్మా సత్కారం

- ప్రైవేట్ విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపు.. ఘనంగా బెస్ట్ టీచర్ అవార్డుల ప్రదానం...




మల్హర్, సెప్టెంబర్ 24 ప్రజాకలం ప్రతినిధి..

భూపాలపల్లి జిల్లా ట్రస్మా కమిటీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం గురువారం మల్హర్‌రావు మండల కేంద్రంలోని ఎస్‌అండ్‌ఐకే కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు అందుతున్న గుర్తింపులకు దీటుగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి బెస్ట్ టీచర్ అవార్డులతో సత్కరించడం అభినందనీయమన్నారు.ప్రైవేట్ విద్యారంగం ప్రభుత్వానికి తోడుగా పనిచేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కె. సంజీవరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఏ. కేశవరెడ్డి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని భూపాలపల్లి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు వీరమనేని సంపత్‌రావు పేర్కొన్నారు.ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా ప్రైవేట్ విద్యారంగంలో మరింత నాణ్యమైన బోధనకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ట్రస్మా ప్రధాన కార్యదర్శి జనగామ కార్తీక్‌రావు, కోశాధికారి జై నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రేగటి రాజబాబుతో పాటు జిల్లాలోని వివిధ మండలాల ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి కేంద్రీకృత నిర్ధారణ సేవలు

- పాథాలజీ విభాగం ద్వారా వేలాది మందికి సకాలంలో వైద్య నిర్ధారణ

- కేన్సర్ స్క్రీనింగ్ నుంచి హీమోగ్లోబిన్ సంబంధిత వ్యాధుల గుర్తింపు వరకు విస్తృత సేవలు



ఖమ్మం సెప్టెంబర్ 24(ప్రజా కలం న్యూస్)ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ నిరంతర పర్యవేక్షణ, డిప్యూటీ సీఎం, జిల్లాకు చెందిన మంత్రులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఫాలోఅప్‌తో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగి కేంద్రీకృత వైద్య సేవలు విస్తరిస్తున్నాయి. దీనిలో భాగంగా ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం రోగులకు సకాలంలో, ఖచ్చితమైన నిర్ధారణ అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.సైటోపాథాలజీ, హిస్టోపాథాలజీ, హీమటాలజీ, క్లినికల్ పాథాలజీ, బాడీ ఫ్లూయిడ్ సైటాలజీ తదితర విభాగాల్లో అందుతున్న పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం, సరైన చికిత్సా విధానాన్ని నిర్ణయించడం, అవసరమైనప్పుడు ప్రత్యేక వైద్య కేంద్రాలకు రిఫర్ చేయడం, తదుపరి ఫాలోఅప్‌ను కొనసాగించడం సాధ్యమవుతున్నది.

2026లో 1.78 లక్షలకు పైగా నిర్ధారణ సేవలు: ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఖమ్మంలోని పాథాలజీ విభాగం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు పెద్ద సంఖ్యలో నిర్ధారణ పరీక్షలను నిర్వహించింది.

హీమటాలజీ సేవలు: హీమటాలజీ విభాగం ద్వారా రక్త సంబంధిత వ్యాధుల నిర్ధారణకు అవసరమైన వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సిబిపి 65 వేల 964, హెచ్.బి. 65 వేల 964, బి.టి. 8 వేల 100, సిటి. 8 వేల 100, బ్లడ్ గ్రూపింగ్ 12 వేల 400, మొత్తం లక్ష 60 వేల 528 పరీక్షలు నిర్వహించడం జరిగింది. రక్తహీనత, రక్త సంబంధిత ఇతర సమస్యల గుర్తింపుతో పాటు రోగుల చికిత్సకు అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని ఈ పరీక్షలు అందిస్తున్నాయి.

క్లినికల్ పాథాలజీ సేవలు: బాడీ ఫ్లూయిడ్స్, మూత్రం తదితర నమూనాల ఆధారంగా వ్యాధులను గుర్తించేందుకు క్లినికల్ పాథాలజీ విభాగం సేవలు అందిస్తున్నది. బాడీ ఫ్లూయిడ్ సెల్ కౌంట్ 15 వేల 200, సిమెన్ అనాలసిస్ 7, సియుఈ పరీక్షలు 180, మొత్తం 15 వేల 306 చేయడం జరిగింది.

కేన్సర్ ముందస్తు గుర్తింపులో సైటాలజీ సేవలు:

కేన్సర్, ఇతర వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడంలో సైటోపాథాలజీ విభాగం కీలకంగా పనిచేస్తున్నది. ఎఫ్ఎన్ఏసి 901, పాప్ స్మియర్ 902, ఫ్లూయిడ్ సైటలజి 210, మొత్తం 2013 పరీక్షలు చేయడం జరిగింది. శరీరంలోని వివిధ ప్రాంతాల్లో కనిపించే గడ్డలను మూల్యాంకనం చేసేందుకు ఎఫ్ఎన్ఏసి పరీక్ష విస్తృతంగా ఉపయోగపడుతోంది. గడ్డలను గుర్తించడంలో ఇది సహాయపడుతుంది అని, ముఖ్యంగా రొమ్ము గడ్డలు, లింఫ్ నోడ్స్ , తదితర ప్రాంతాల్లో వ్యాధి స్వభావాన్ని అంచనా వేయడానికి ఈ పరీక్ష ఉపయోగకరంగా ఉంటుంది. గర్భాశయ ముఖద్వార కేన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సర్వికల్ కణాల్లో అసాధారణ మార్పులను గుర్తించడం ద్వారా తదుపరి వైద్య మూల్యాంకనం, అవసరమైన చికిత్సకు మార్గదర్శకత్వం లభిస్తుంది. అదేవిధంగా ప్లూరల్ ఫ్లూయిడ్ వంటి శరీర ద్రవాల సైటాలజీ పరీక్షల ద్వారా ఇన్ఫ్లమేటరీ, ఇన్ఫెక్షన్, మాలిగ్నెంట్ ప్రక్రియలను గుర్తించేందుకు సహకరిస్తోంది. అవసరమైన క్లినికల్ పరిస్థితుల్లో బిఏఎల్ నమూనాలను కూడా పరిశీలిస్తున్నారు.

హిస్టోపాథాలజీ ద్వారా కణజాల ఆధారిత నిర్ధారణ: వివిధ క్లినికల్, శస్త్రచికిత్స విభాగాల నుంచి వచ్చే బయాప్సీ, శస్త్రచికిత్స నమూనాలను హిస్టోపాథాలజీ విభాగం సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలించి ఖచ్చితమైన కణజాల ఆధారిత నిర్ధారణను అందిస్తోంది. సర్వికల్ బయాప్సీల ద్వారా CIN-2, CIN-3 వంటి అధిక స్థాయి గాయాలను గుర్తించడం, ఇన్వేసివ్ కేన్సర్ ఉన్నదీ లేనిదీ నిర్ధారించడం సాధ్యమవుతోంది. అవసరమైన రోగులను ప్రత్యేక కేన్సర్ వైద్య సేవల కోసం తగిన కేంద్రాలకు రిఫర్ చేస్తున్నారు. అదేవిధంగా అసాధారణ గర్భాశయ రక్తస్రావం వంటి పరిస్థితుల్లో ఎండోమెట్రియల్ బయాప్సీలను పరిశీలించి హైపర్‌ప్లాసియా, అటిపికల్ మార్పులు, ఎండోమెట్రియల్ కేన్సర్ వంటి పరిస్థితులను గుర్తించేందుకు సహాయపడు తున్నారు. చర్మం, మృదుకణజాల గాయాలకు సంబంధించిన పంచ్, ఎక్సిషన్ బయాప్సీలను కూడా పరిశీలిస్తూ ఇన్ఫ్లమేటరీ, ఇన్ఫెక్షనల్, సోమ్య, మాలిగ్నెంట్ గాయాలను వేరు చేసి నిర్ధారణకు సహకరిస్తున్నారు.

పిల్లలు, యువతలో హీమోగ్లోబిన్ సంబంధిత వ్యాధుల గుర్తింపు:

పెరిఫెరల్ బ్లడ్ స్మియర్ పరీక్ష ద్వారా ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్లెట్ల ఆకృతి, సంఖ్యలోని అసాధారణతలను గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. ప్రత్యేకించి పిల్లలు, యువతలో థలసేమియా, సికిల్ సెల్ వ్యాధి వంటి వంశపారంపర్య హీమోగ్లోబినోపతీలను అనుమానించి నప్పుడు తదుపరి హీమోగ్లోబిన్ విశ్లేషణకు మార్గం సుగమమవుతోంది. అవసరమైన సందర్భాల్లో సూజా వంటి ప్రత్యేక పరీక్షల ద్వారా మరింత మూల్యాంకనం చేయడంతో సకాలంలో నిర్ధారణ, కౌన్సెలింగ్, ఫాలోఅప్ నిర్వహణకు అవకాశం కలుగుతోంది.

నిర్ధారణ నుంచి చికిత్స వరకు సమగ్ర రోగి సంరక్షణ:

పాథాలజీ విభాగం అందిస్తున్న సేవలు కేవలం పరీక్షలు, నివేదికలకే పరిమితం కాకుండా రోగి చికిత్సా ప్రక్రియలో కీలక భాగంగా పనిచేస్తున్నాయి. పరీక్షల ఫలితాల ఆధారంగా వైద్యులు సకాలంలో చికిత్సా నిర్ణయాలు తీసుకోవడం, అవసరమై నప్పుడు ఇతర విభాగాలకు రిఫర్ చేయడం, ప్రత్యేక వైద్య సేవలు అందించడం, రోగుల ఫాలోఅప్‌ను కొనసాగించడం సాధ్యమవుతోంది. కేన్సర్ అనుమానిత కేసుల్లో అవసరమైన తదుపరి హిస్టోపాథాలజీ పరీక్షలు, గైనకాలజీ సంబంధిత కేసుల్లో సర్వికల్ బయాప్సీలు, రక్త సంబంధిత వ్యాధుల్లో హీమటాలజీ పరీక్షలు వంటి సేవలన్నీ ఒకే ప్రభుత్వ వైద్య వ్యవస్థలో అందుబాటులో ఉండటం రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతను నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన సౌకర్యాలు, పరీక్షలు, సిబ్బంది సమన్వయం, రోగులకు సకాలంలో సేవలు అందేలా చర్యలు చేపడుతున్నారు. డిప్యూటీ సిఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రులు జిల్లా ప్రభుత్వ వైద్య సేవల బలోపేతంపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ అవసరమైన అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. దీంతో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని పాథాలజీ విభాగం స్క్రీనింగ్, ప్రారంభ దశలో వ్యాధుల గుర్తింపు, ఖచ్చితమైన నిర్ధారణ, చికిత్సా ప్రణాళిక, రిఫరల్, ఫాలోఅప్ వంటి అన్ని దశల్లో రోగి కేంద్రీకృత సేవలను అందిస్తూ ప్రభుత్వ వైద్య వ్యవస్థలో కీలక విభాగంగా నిలుస్తోంది.

రెడ్డెం వీరమోహన్ రెడ్డి నేతృత్వంలో అంబరాన్నంటిన గణేష్ నిమజ్జన శోభాయాత్ర

తల్లాడ పురవీధుల్లో వెల్లువెత్తిన భక్త జనసందోహం

వర్షంలోనూ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, చిన్నారులు

డప్పుల మోతల నృత్యాలతో హోరెత్తిన వీధులు

భక్తి శ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు



తల్లాడ సెప్టెంబర్ 24, ప్రజా కలం న్యూస్

తల్లాడ పట్టణంలో రెడ్డెం వీరమోహన్ రెడ్డి నేతృత్వంలో శ్రీ గణేష్ నిమజ్జన శోభాయాత్ర వైభవంగా భక్తిశ్రద్ధల నడుమ అంబరాన్నంటింది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు నందర్భంగా నిర్వహించిన ఈ శోభాయాత్రకు పట్టణ పురవీధులు జననందోహంతో పిక్కటిల్లాయి. గణనాథుడి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తల్లాడ పట్టణం పండుగ వాతావరణాన్ని తలపించింది. రెడ్డెం వీరమోహన్ రెడ్డి నేతృత్వంలో సాగిన ఈ శోభాయాత్రలో మహిళలు, చిన్నారులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

వర్షం సైతం లెక్కచేయకుండా భక్తులు కేరింతలు కొడుతూ,గణనాథుడి నామస్మరణతో శోభాయాత్రలో పాల్గొన్నారు.డప్పుల మోతలు,భక్తిగీతాలు, నృత్యాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేయడంతో తల్లాడ పట్టణం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. చిన్నారులు, మహిళల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శోభాయాత్ర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతూ నిమజ్జన కార్యక్రమానికి తరలింది. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీర మోహన్ రెడ్డి,ఆలయ ధర్మకర్తలు రెడ్డెం నారాయణరెడ్డి, రెడ్డెం గోవర్ధన్ రెడ్డి,రెడ్డెం సతీష్ రెడ్డి, కమిటీ సభ్యులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి,వేమిరెడ్డి నాగిరెడ్డి,రెడ్డెం రామకృష్ణారెడ్డి,శీలం శ్రీనివాసరెడ్డి, జీడిమెళ్ళ కిషోర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట రామిరెడ్డి (రాయుడు), తల్లాడ మాజీ వీడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు జివిఆర్ పాల్గొన్నారు.గణేష్ యువజన కమిటీ సభ్యులు వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,శీలం వెంకటరెడ్డి,వేమిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తానూర్ మండల ప్రజా పరిషత్తులో ప్రత్యేక సమావేశం



తానూర్, సెప్టెంబర్ 24(ప్రజా కలం): మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమర్పించారు,పశువులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్, కృత్రిమ గర్భధారణతో పాటు సకాలంలో వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని పశుసంవర్ధక శాఖ నిర్ణయించింది, మండలంలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను మార్చామని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తగిన జాగ్రత్తలు వహించాలని విద్యుత్ ఏఈ సూచించారు, అర్హులకు రేషన్ కార్డుల పంపిణీ పూర్తయిందని పౌరసరఫరాల శాఖ, విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్నామని విద్యాశాఖ అధికారులు తెలిపారు,ఉపాధి హామీ కింద 125 రోజుల పనిదినాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లేబర్ సదుపాయం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. అలాగే బిందు సేద్యం (డ్రిప్) విధానంపై అందుబాటులో ఉన్న ప్రభుత్వ సబ్సిడీల గురించి ఉద్యానవన శాఖ అధికారులు వివరించారు,ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం ఎస్సైకూచిపూడి జగదీష్ కి తీవ్ర గాయాలు



పాలేరు సెప్టెంబర్ 24(ప్రజా కలం న్యూస్)

తిరుమలాయపాలెం వినాయక నిమజ్జనం సందర్భంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్, డ్రైవర్ కొత్తపల్లి రాకేష్ తీవ్రంగా గాయపడ్డారు. గురువారం అర్ధరాత్రి ఖమ్మం--వరంగల్ జాతీయ రహదారిపై భవాని హోటల్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఖమ్మంలోని స్తంభాద్రి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్ రాకేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాద విషయం తెలుసుకున్న ఆర్పీఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

పట్టణ స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం

బ్యాంకింగ్ సంబంధిత పథకాలపై సమీక్ష



నిర్మల్ సెప్టెంబర్ 24 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) నిర్మల్ మున్సిపల్ కమిషనర్ రవి బాబు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ల అధ్యక్షతన గురువారం పట్టణ స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజ్, బ్యాంకింగ్ సంబంధిత పతకాలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పట్టణ ప్రాంతాల్లోని వీధి వ్యాపారుల కొరకు అమలు చేస్తున్న పిఎం స్వనిధి పథకం అమలు తీరు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పురోగతి, ఇతర స్వయం ఉపాధి పథకాల అమలు పై ప్రత్యేక సమీక్ష జరిపారు. లబ్ధిదారులకు పథకాల ఫలాలు త్వరితగతిన అందేలా బ్యాంకర్లు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ పట్టణ స్థాయి కోఆర్డినేటర్ సావిత్రి, బ్యాంకర్లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

లోతట్టు ప్రాంతాలపై ఉభయ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

కలెక్టర్లకు ఫోన్ చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు

పాలేరు సెప్టెంబర్ 24(ప్రజా కలం న్యూస్) ఖమ్మం అల్పపీడనం ప్రభావంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం ఉభయ జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడారు.లోతట్టు ప్రాంతాలు,వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ప్రజలకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.



బాల్యవివాహాలు వద్దు..

పిల్లల భవిష్యత్తే ముఖ్యం

- బాలల పరిరక్షణ ప్రతినిధి పద్మ



గద్వాల ప్రతినిధి । సెప్టెంబర్ 24 । ప్రజా కలం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని కుర్తిరావుల చెరువు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాల్యవివాహాల నివారణ, పోషణ మాసం, సఖి సెంటర్ అందించే సేవలు, బేటీ బచావో-బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కష్టపడి చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని నిర్వాహకులు సూచించారు. చిన్న వయస్సులో బాల్యవివాహం చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యపరమైన సమస్యలు, విద్యకు కలిగే ఆటంకాల గురించి బాలల పరిరక్షణ ప్రతినిధి పద్మ వివరించారు. బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. బాలికల విద్య, రక్షణ, సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో-బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన పథకాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ లక్ష్మి, డీహెచ్‌యూడబ్ల్యూ చిట్టి, సఖి సెంటర్ కౌన్సిలర్ స్వాతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయమ్మ, గ్రామ సర్పంచ్ కె. భగవంతు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే చదువుకు బలం

- ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణింపు: అదనపు కలెక్టర్ నర్సింగరావు

- స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీ ప్రారంభం



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలరని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు అందజేస్తున్నట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమంలో భాగంగా ముద్రించిన స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గద్వాలలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పలువురు విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వాటికి సంబంధించిన వివరాలను హెల్త్ ప్రొఫైల్ కార్డుల్లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు, అవసరమైనప్పుడు తగిన వైద్య చికిత్స అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులు ప్రతిరోజూ ఆకుకూరలు, పండ్లు, మాంసకృత్తులతో కూడిన పౌష్టికాహారాన్ని సమతుల్యంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావ కూడా అందిస్తున్నామని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం త్వరలోనే పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా స్టూడెంట్ హెల్త్ ప్రొఫైల్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, కౌన్సిలర్ వేదవతి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నవారన్న, వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జమ్ములమ్మ ఆలయం వద్ద కొత్త వ్యాపార శోభ

- నిషికా కూల్ డ్రింక్స్ షాప్ ఘన ప్రారంభం



గద్వాల, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

జమ్మిచేడు గ్రామం రోజురోజుకూ ఆర్థికంగా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందుతోంది. ఇందులో భాగంగా శ్రీ జమ్ములమ్మ దేవాలయ ప్రాంగణం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'నిషికా కూల్ డ్రింక్స్' షాప్ ఘనంగా ప్రారంభమైంది. గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ సూచనల మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, పూజా కార్యక్రమాల అనంతరం షాప్‌ను ప్రారంభించారు. దేవాలయానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక ప్రజలు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన కూల్ డ్రింక్స్, ఇతర శీతల పానీయాలు అందించాలనే ఉద్దేశంతో ఈ షాప్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

పలువురి హాజరు.. షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు కె. రవికుమార్, ముకుందరావు, ప్రసాద్, వెంకటేష్, అలాగే రాముడు, వెంకటన్న, వీరన్నచారి, బలరాం, పరశురాముడు తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

మృతుల కుటుంబాలకు మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు పరామర్శ



(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 24, ప్రజాకలం ప్రతినిధి:

పర్వతగిరి మండలం గురువారం రోజున పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు. చౌటపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన తక్కళ్లపెల్లి సమ్మారావు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, సోమారం గ్రామంలో మాజీ సర్పంచ్ వంగాల రవీందర్ అత్తమ్మ జంగిలి కొమురమ్మ ఇటీవల మృతిచెందగా, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన మేడిశెట్టి రాములు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి సర్పంచ్ మట్టపల్లి వెంకటేశ్వర్ రావు, చౌటపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ లింగంపల్లి కుమార్ రావు, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ జూలపల్లి గంగాధర్ రావు, జాటోతు శ్రీనివాస్, మేచినేని మాధవ రావు, జూలపల్లి సురేందర్ రావు, గొనె సంపత్, కంటెం ఏకాంతం, వర్ధనేని భూపాల్ రావు, మెడిశెట్టి సుధాకర్, అంక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ సెప్టెంబర్ 24 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూముల రీ సర్వే ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన రీ సర్వే వివరాలు, పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 16 సర్వే యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, 16 ప్రత్యేక బృందాల ద్వారా సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి సర్వే బృందంలోని సిబ్బంది సమన్వయంతో, నిర్దేశిత విధానాలను పాటిస్తూ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. భూమి యజమాని, సరిహద్దు భూముల రైతుల సమక్షంలో సర్వే నిర్వహించి, ఎటువంటి వివాదాలకు తావులేకుండా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వే నిర్వహించే తేదీ, సమయానికి సంబంధించిన సమాచారాన్ని ముందుగానే సంబంధిత రైతులకు తెలియజేయాలని సూచించారు. అలాగే, గ్రామాల వారీగా సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయడంతో పాటు ఖచ్చితమైన మ్యాపులను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.సర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తూ, నిర్దేశిత లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏ.డీ. ల్యాండ్ సర్వే రికార్డ్స్ విఠల్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ పట్టణంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్

ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంబూరి మోహన్ రావు




తల్లాడ సెప్టెంబర్ 24, ప్రజా కలం న్యూస్ తల్లాడ పట్టణం నందు శ్రీ వాసవి కన్వెన్షన్ హాల్ నందు ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుడికి కాపా సుధాకర్, నంబూరి మోహన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ విఘ్నాలు తొలగి,ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సమృద్ధులు కలగాలని శ్రీ వినాయకుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి వెంకటేశ్వరరావు, కాపా మహేష్, నంబూరి కనకయ్య, గుండ్ల వెంకటేశ్వర్లు, వేమిశెట్టి నాగన్న, నంబూరి నాగేశ్వరరావు, జవాజి పెద్ద నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, శ్రీను,వేమిశెట్టి శంకర్, తాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఆజాద్ నగర్ ప్రేమ్ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన విజయ్ కుమార్ గౌడ్, మహమ్మద్ హుసాముద్దీన్



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజాకలం న్యూస్):ఆజాద్ నగర్ ప్రేమ్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ హుసాముద్దీన్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మండపానికి విచ్చేసిన వారికి అసోసియేషన్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న నాయకులను కమిటీ సభ్యులు సాంప్రదాయ పద్ధతిలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హాజరైన వారిలో మహమ్మద్ పాషా, లింగారావు, వెంకటేష్ గుప్తా, రత్నాకర్, పోలీస్ శ్రీనివాస్, శ్రీకాంత్, మనోజ్ యాదవ్, ఐశ్వర్య, తిరుపతి గుప్తా, వినోద్ యాదవ్, నర్సింగ్ గుప్తా, చారి, శివ యాదవ్, రాకేష్, నవీన్, ఉపేంద్ర యాదవ్, వినీత్, నితిన్ యాదవ్, శ్రీను గంగాపుత్ర, దాస్ తదితరులు ఉన్నారు.

అయిజ ఎంపీడీవోగా గద్దం కృష్ణయ్య బాధ్యతల స్వీకరణ



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా కలం):అయిజ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) గద్దం కృష్ణయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఆయన సిద్దిపేట జిల్లా కోహెడ ఎంపీడీవోగా విధులు నిర్వహించారు. బదిలీలో భాగంగా అయిజ మండలానికి వచ్చిన ఆయన గురువారం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండల అధికారులు, సిబ్బంది నూతన ఎంపీడీవో గద్దం కృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ప్రజాసేవలో కక్కిరాలపల్లి అంబేద్కర్ యువజన సంఘం

- రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు తొలగించిన యువత

ఐనవోలు సెప్టెంబర్ 24:(ప్రజా కలం ప్రతినిధి) నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కక్కిరాలవల్లి ప్రధాన రహదారిలోని మిల్లు సమీపంలో భారీ చెట్టు విరిగిపడి రోడ్డుపై పడింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే కక్కిరాలపల్లి డా. బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సేవా భావంతో స్పందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకున్నారు.



రోడ్డుపై పడిన చెట్టును తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రజా సమస్యలను తమ సమస్యలుగా భావించి, అవసరమైన సమయంలో ముందుకు వచ్చి సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని సంఘ సభ్యులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు కంజర్ల ప్రదీప్, బర్ల వేణు, ప్రధాన కార్యదర్శి కంజర్ల నరేష్, సభ్యులు బర్ల రాజు, కంజర్ల రవి తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిన వెంటనే స్పందించి రహదారిని క్లియర్ చేసిన యువజన సంఘం సభ్యులను గ్రామస్థులు అభినందించారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు చేయించుకోవాలి



వాజేడు సెప్టెంబర్ 24(ప్రజా కలం) మండల పరిధిలోని చీకుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి అవగాహన కల్పించి చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈఓ హరీష్ మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేపించుకోవాలని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారానే ఎరువుల విక్రయాలు, పంట కొనుగోలు, పి ఎం కిసాన్ మొదలైన అన్ని పథకాలు రైతులకు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరీష్, పంచాయతీ కార్యదర్శి గుండెబోయిన వేణు, రైతులు పాల్గొన్నారు.


భూవివాదం కేసులో ముఖ్య సాక్షికి బెదిరింపులు

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భూ బాధితులు

- సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని పోలీసు వారికి విన్నవించుకున్న భూభాధితులు

(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 24, ప్రజాకలం ప్రతినిధి:

భూవివాదం కేసులో సాక్ష్యం చెప్పాల్సిన ముఖ్య సాక్షి పుల్లూరి సతీష్ కుమార్‌తో పాటు బాధితుడు మహమ్మద్ బాబ్ జానీని గోనె సంపత్ బహిరంగంగా పర్వతగిరి చౌరస్తాలో బెదిరించాడు. వివరాల్లోకి వెలితే.. 2017లో పర్వతగిరి శివారులోని సర్వే నెం. 529/1, 530/1/2 లోనీ భూమిని బాబ్ జానీ కొనుగోలు చేసిన రెండెకరాల భూమి కి 13 లక్షల రూపాయలు గోనె సంపత్ తీసుకొని భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేయడంతో నమోదైన కేసులు (FIR 126/2018 పర్వతగిరి, OS 231/2019) అక్టోబర్ 6న కోర్టు విచారణకు ఉన్నాయి. ఆ రోజు సాక్షి రాకపోతే సాక్ష్యాధారాల ప్రక్రియను ముగిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ?ఈ క్రమంలో, కేసులో ప్రధాన సాక్షి అయిన పుల్లూరి సతీష్ కుమార్‌ను తేదీ 23.06.2026 బుధవారం రోజు మధ్యాహ్నం 03.30 గంటలకు చౌరస్తాలో అడ్డగించిన గోనె సంపత్. కోర్టులో సాక్ష్యం చెప్పడానికి వస్తే ఊళ్లో తిరగనివ్వనని, బ్రతకనివ్వనని తీవ్రంగా బెదిరించాడు. ఈ ఘటనపై బాధితుడు అదే రోజు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, పత్రికల్లో ఇట్టి వార్త ప్రచురితమైనపటికీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పోలీసుల నిర్లక్ష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు.. సాక్షులకు తక్షణమే రక్షణ కల్పించి, నిందితుడు గోనె సంపత్ పై వెంటనే పోలీసు కేసు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.



రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- పంతిని గ్రామంలో రీ సర్వే పనులను పరిశీలించిన ఆర్డీఓ

సెప్టెంబర్ 24 ఐనవోలు:-(ప్రజా కలం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే పనుల పురోగతిని హనుమకొండ ఆర్డీఓ ఎన్. వెంకటేష్ పరిశీలించారు. గురువారం ఐనవోలు మండలం వంతిని గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను తహసీల్దార్ కె. విక్రమ్ కుమార్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియ, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే సమయంలో తలెత్తుతున్న అవాంతరాలు, సమస్యలపై సర్వేయర్లతో చర్చించి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులతో మాట్లాడి రీ సర్వే పనులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.పంతిని గ్రామంలో మొత్తం 3541 ఎకరాలకు గాను ఇప్పటివరకు 90% రీ సర్వే పనులు పూర్తయ్యాయని ఆర్డీఓ ఎన్. వెంకటేష్ తెలిపారు. మిగిలిన సర్వే పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు, సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో సర్వేయర్ సూరజ్, లైసెన్స్డ్ సర్వేయర్లు రఘు, యాదగిరి, జీపీఓ.శ్రీకాంత్ రైతులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ రైతు సంక్షేమానికి కృషి చేస్తా

పౌల్ట్రీ యూనియన్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి ప్రమాణ స్వీకారం



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజాకలం)

పౌల్ట్రీ రైతు సంక్షేమానికి కృషి చేస్తానని నవీన్ రెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా పౌల్ట్రీ యూనియన్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పౌల్ట్రీ రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పౌల్ట్రీ రంగానికి సంబంధించిన ప్రతి సమస్యపై రైతుల తరఫున ముందుండి పోరాడుతానని నవీన్ రెడ్డి పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, క్రెడిట్ వ్యవస్థ, కల్లీ వ్యవస్థకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.పౌల్ట్రీ రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని నవీన్ రెడ్డి హామీ ఇచ్చారు. పౌల్ట్రీ రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నూతన అధ్యక్షుడు ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

తెలంగాణకు జేడీఆర్ఎఫ్ విస్తరణ

హైదరాబాద్‌లో జర్నలిస్టుల ప్రతినిధుల సమావేశం

మీడియా స్వేచ్ఛ, ఉద్యోగ భద్రతే ధ్యేయం: జాతీయ అధ్యక్షుడు పూలతోట కృష్ణ



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 24:

ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల హక్కులు, మీడియా స్వేచ్ఛ, భద్రత కోసం పనిచేస్తున్న 'జర్నలిస్ట్ డెమోక్రటిక్ రైట్స్ ఫోరమ్' (జేడీఆర్ఎఫ్) తన కార్యకలాపాలను తెలంగాణకు విస్తరించింది. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జేడీఆర్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు పూలతోట కృష్ణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా చర్చను ముందుకు తీసుకెళ్లడమే ఫోరమ్ ప్రధాన లక్ష్యమన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ కార్డుల సమస్యలు, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా ప్రతినిధుల గుర్తింపు, ఉద్యోగ భద్రత, రక్షణ, జర్నలిస్టుల సంక్షేమం తదితర అంశాలపై విస్తృతంగా పోరాడతామని స్పష్టం చేశారు. సమావేశం ఆరంభంలో బొజ్జ భిక్షమయ్య స్వాగతం పలుకుతూ.. ప్రస్తుత రోజుల్లో విలువలతో కూడిన, అమ్ముడుపోని ఫోరమ్‌ల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. మీడియా బహుజన వర్గాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. తెలంగాణకు ప్రత్యేకమైన ఉద్యమ చరిత్ర ఉందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిజం కీలక పాత్ర పోషించిందని ఫోరమ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాసరావు కొనియాడారు. మారుతున్న మీడియా పరిస్థితుల్లో జర్నలిస్టుల సమస్యలకు సంస్థాగత పరిష్కారం అవసరమని కార్యదర్శి బేతాళ సుదర్శన్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలోని వలు జిల్లాల నుంచి విచ్చేసిన జర్నలిస్టు ప్రతినిధులు విప్లవశ్రీ, రాకేష్, ఎం.సుభాష్, సిర్పా గంగాధర్, దేవతి శ్రీనివాస్, ఆర్. కోటేశ్వరరావు, మామిడి రాజు, అంగుళి మాలజీ, ఎం.మాలజీ తదితరులు పాల్గొని, ఫోరమ్ విస్తరణకు తమ పూర్తి సహకారాన్ని ప్రకటించారు.

చిన్న పిల్లల ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ , డీ.ఎం & హెచ్.ఓ సమీక్ష



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 24:

ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న సంఘటనను దృష్టిలో ఉంచుకొని , నిజామాబాద్ జిల్లాలో చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షించేందుకు ప్రత్యేక సమావేశం కామెంట్ కంట్రోల్ హాల్ యందు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ణవీఉూ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు , వైద్యులు , సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో చిన్నారుల భద్రత ,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు ,అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు.

ప్రత్యేకంగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాల అందుబాటు , వాటి పనితీరు , అత్యవసర నిష్క్రమణ మార్గాలు , ఫైర్ అలారం వ్యవస్థ , విద్యుత్ భద్రత , సిబ్బందికి ఫైర్ సేఫ్టీపై అవగాహన , అత్యవసర సమయంలో రోగులను సురక్షితంగా తరలించే విధానం తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులు చికిత్స పొందుతున్న ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆసుపత్రుల యాజమాన్యాలు ముందస్తు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.

అత్యవసర పరిస్థితుల్లో పోలీస్, ఫైర్ సర్వీసెస్, వైద్య సిబ్బంది సమన్వయంతో వేగంగా స్పందించే విధంగా అవసరమైన ఏర్పాట్లు , మాక్ డ్రిల్ నిర్వహించాలి అని సూచించారు.

ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని , లోపాలు గుర్తించినట్లయితే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు.

చిన్నారులు , వారి తల్లిదండ్రులు మరియు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా , ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు పోలీస్ , వైద్య ఆరోగ్య శాఖ మరియు ఫైర్ సర్వీసెస్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ ఎన్ శుభం ప్రకాష్ , డిఎం అండ్ హెచ్ ఓ బి. రాజశ్రీ , జిల్లా ఫైర్ అధికారి టి. పరమేశ్వర్ , ఎన్.ఎస్.సి ప్రెసిడెంట్ డాక్టర్ కవిత రెడ్డి , డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ , ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్ డాక్టర్ విశాల్ , ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ పి.వి రాజేశ్వర్ రావ్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ , సిసిఆర్.బి , ఎ.సి.పి లు ప్రకాష్ , వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాస్ , శ్రీ మస్తాన్ అలీ , గురు నాయుడు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి , మల్లేశం మరియు జిల్లాలోని చిన్నపిల్లల సంబంధించిన డాక్టర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.



పోషణ్ మాసం అవగాహన సదస్సు



వాజేడు సెప్టెంబర్ 24(ప్రజా కలం) మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నాడు పోషణ్ మాసం' (జాతీయ పోషణ మాసం) అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్ వైజర్ అంజమ్మ గారి అధ్యక్షతన జరిగింది.ఐసీడీఎస్ సూపర్ వైజర్ అంజమ్మ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు,కిశోర బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం వల్ల కలిగే నష్టాలు గురించి, పిల్లల ఆరోగ్యానికి వాటిల్లే నష్టాల గురించి తెలియజేశారు. జంక్ ఫుడ్ మరియు బేకరీ వస్తువులకు దూరంగా ఉండాలని, ఇంట్లోనే వండిన పౌష్టికమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో అయ్యవారి పేట గ్రామ సర్పంచ్ శ్రీమతి మడకం బెనిని, మరియు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. అనిల్ కుమార్ పాల్గొన్నారు. సుమారు 10 మంది గర్భిణీలు, బాలింతలు, 15 మంది అంగన్‌వాడీ టీచర్లు ఆశా వర్కర్లు (శ్రీమతి పి. శశికుమార్, శ్రీమతి ఎ. సుజాత, శ్రీమతి ఎ. సంధ్య, శ్రీమతి బి. పద్మావతి, శ్రీమతి జి. శకుంతల, శ్రీమతి టి. కృపావతి, శ్రీమతి టి. పద్మలక్ష్మి) ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు వివిధ ఆటల పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయబడ్డాయి.

బుద్ధగయలో పాలెం ఉపాసకుల 'బోధి వృక్ష' దర్శనం

బుద్ధుని శాంతి మార్గమే జగతికి శరణ్యం: బుద్ధగయలో బౌద్ధ భిక్షువులు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 24:

తథాగత గౌతమ బుద్ధుడు చూపిన కరుణ, మైత్రి, శీలం, శాంతి మార్గమే ప్రపంచానికి శరణ్యమని బౌద్ధ భిక్షువులు పిలుపునిచ్చారు. బౌద్ధ ధర్మానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బౌద్ధ ఉపాసకులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన బీహార్‌లోని బుద్ధగయను సందర్శించారు.



భగవాన్ బుద్ధునికి సంపూర్ణ జ్ఞానోదయం కలిగిన పవిత్ర మహాబోధి వృక్షాన్ని వారు ప్రత్యేకంగా దర్శించుకున్నారు. పాలెం గ్రామం నుండి వచ్చిన కవి రాజా, గంగాధర్ తదితరులకు బౌద్ధ భిక్షువులు మహాబోధి వృక్ష విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా బుద్ధగయలో బుద్ధ భగవానుడు సంచరించిన పవిత్ర ప్రదేశాలను వారికి చూపిస్తూ, బౌద్ధ చరిత్రలో ఆయా స్థలాల ప్రాముఖ్యతను క్షుణ్ణంగా వివరించారు. తెలంగాణలో మూఢనమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రతి ఏటా గ్రామా గ్రామాన 'ధమ్మపదం' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుద్ధుని శాంతి సందేశాన్ని, మైత్రి భావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

రెడ్‌క్రాస్ బరిలో జగన్‌మోహన్‌గౌడ్

నామినేషన్ దాఖలు చేసిన న్యాయవాది

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 24:

నిజామాబాద్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. అక్టోబర్ 4వ తేదీన జరగనున్న ఈ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ (కార్యవర్గ సభ్యుడు) పదవికి పోటీ చేసేందుకు ప్రముఖ న్యాయవాది మల్లెపూల జగన్మోహన్ గౌడ్ గురువారం తన నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ మేరకు రెడ్‌క్రాస్ జిల్లా కార్యాలయంలో ఎన్నికల అధికారులకు ఆయన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలను మరింత పటిష్ఠం చేసేందుకు, సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయికి విస్తరించేందుకు తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎల్లవేళలా రక్తం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని, సొసైటీని అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు తమ అమూల్యమైన ఓటును తనకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమర్జనం

అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్

భూదాన్ పోచంపల్లి
సెప్టెంబర్ 24 (ప్రజా కలం)

అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిమర్జనం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవారం అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నవరాత్రోత్సవాలలో భాగంగా వైదిక సాంప్రదాయ వద్ధతిలో శ్రీ భక్తఆంజనేయస్వామి భజన మండలి , శ్రీ మార్కండేయస్వామి భజన మండలి, శ్రీ రామ పూజ పరిషత్ వారితే భజన కీర్తనలచే స్వామి రాథోత్సవ ఊరేగింపు కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉ పాధ్యక్షులు గుజ్జ సత్యం హాజరై వైదిక సాంప్రదాయాలను అనుసరించి ఈ రథోత్సవాన్ని ప్రారంభించారు. అరటి, కొబ్బరి, మామిడి, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరిం పబడిన పుష్ప రథంపై సుఖాసీనుడైన మహా గణపతి స్వామి, భక్తి రస విన్యాసాల నడుమ పట్టణ పురవీధుల గుండా పయనించి భక్తులందరినీ అనుగ్రహించి తిరిగి దేవాలయానికి వేంచేశారు. ఈ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, దేవాలయ అధ్యక్షుడు బల్ల దుర్వసులు , ఉత్సవ మూర్తి దాత భారత వాసుదేవ్, దేవాలయ ధర్మకర్త మండలి కార్యదర్శి జోగు లక్ష్మినారాయణ, సహాయకా ర్యదర్శి వనం ఉభయాకర్, కోశాధికారి అంబటి భానుచందర్, కమిటీ సభ్యులు



యువజన సంఘం ఉపాధ్యక్షులు సుంకి సాయికుమార్, కార్యదర్శి వేముల నరేష్, సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, కోశాధికారి వల్లలా బాలరాజు, నహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి, సాంస్కృతిక కార్యదర్శి గుండు శ్రీధర్, బిజ్జా బాలకృష్ణ, క్రీడల కార్యదర్శి సిద్దుల దయాకర్,సభ్యులు వర్కాల గణేష్ కుమార్, గంజి నర్సింహా, గుమ్మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక నిమజ్జనంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బాచుపల్లి ఇందిరానగర్‌లో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అతిథిగా హాజరై ఈసందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవరాత్రి ఉ త్సవాల్లో యువత శాంతియుతంగా పండుగ వేడుకలు జరుపుకున్నందుకు అభినందనీయమన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర నాయక్, డాక్టర్ ఎస్.పీ.నాయక్, హర్యా నాయక్, ఎం. రాజునాయక్, ఎం. పరమేష్ నాయక్, లోకేష్ నాయక్, వినాయక కమిటీ నిర్వాహకులు సయ్యద్ సలీమ్, సయ్యద్ షకీల్, దోసకంటి వెంకటేష్, శ్రీను, సురేష్ తదితర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సర్ వల్ల ప్రజలు ఓట్లను కోల్పోతున్నారు

:సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సుమారు రెండు లక్షల 50 వేల మంది



సర్ ప్రక్రియ వల్ల గతంలో ఉన్న ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఈ ప్రక్రియ గురించి పూర్తిగా అవగాహన లేకపోవడం వల్ల ప్రజలు గందరగోళంలో పడ్డారని తమ ఓట్లు ఎక్కడ పోతాయోనని భయపడుతున్నారని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కె.ఉమా మహేష్ పేర్కొన్నారు. మీరు క్షేత్రస్థాయిలో పర్యటించి బిఎల్ఓ లకు తగిన సూచనలు ఇచ్చి ఏ ఒక్కరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని గురువారం సిపిఐ నాయకత్వం జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి -- డా. ప్రగతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 24:

భారత స్వాతంత్ర్య ఉద్యమ వీర కిషోరం కామ్రేడ్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ కాలనీ ఎస్సీ బాలికల హాస్టల్‌లో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా మాజీ (పి డి ఎస్ యు) జిల్లా కార్యదర్శి, లెక్చరర్ డా. ప్రగతి హాజరై



విద్యార్థినులనుద్దేశించి మాట్లాడారు. భగత్ సింగ్ జీవితం, ఆయన పోరాట స్ఫూర్తి, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశంలోని సామాజిక పరిస్థితులను లోతుగా అధ్యయనం చేసి, అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ప్రశ్నించే ధైర్యాన్ని పెంపొందించుకున్నారని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజాన్ని అధ్యయనం చేయాలని, తమ చుట్టూ జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోవాలని, అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే చైతన్యాన్ని పెంచుకోవాలని సూచించారు.

విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా సమాజాన్ని అర్థం చేసుకునే జ్ఞానాన్ని, మంచి చెడులను విశ్లేషించే ఆలోచనా శక్తిని పెంపొందించేదిగా ఉండాలని అన్నారు. భగత్ సింగ్ జీవితంలో అధ్యయనం, ఆలోచన, ప్రశ్నించడం, ప్రజల కోసం నిలబడటం ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యతను అలవర్చుకుంటేనే సమాజంలో మంచి మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. భగత్ సింగ్‌ను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన ఆశయాలను అధ్యయనం చేసి, ఆయనలోని ప్రశ్నించే తత్వాన్ని మరియు సామాజిక చైతన్యాన్ని విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని డా. ప్రగతి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్క గణేష్, ఎల్. అనిల్ కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు ఎండి. నసీర్ , ఆల్గోట్ సృజన్, హాస్టల్ వార్డెన్ సుజన, నాయకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొని భగత్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు.



రికార్డు స్థాయిలో ముచ్చర్ల వినాయకుడి లడ్డూ వేలం

- రూ. 5,53,000లకు దక్కించుకున్న సర్పంచ్ ఊటు పద్మ మహేందర్
- లడ్డు దక్కించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ముచ్చర్ల గ్రామ సర్పంచ్ ఊటు పద్మ మహేందర్



మహేశ్వరం, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

మహేశ్వరం మండలం ముచ్చర్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ముచ్చర్ల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పోటాపోటీగా సాగి రికార్డు సృష్టించింది. గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని ఏకంగా రూ. 5,53,000 (అక్షరాల ఐదు లక్షల యాభై మూడు వేల రూపాయలు) వేలం పాడి ముచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఊటు పద్మ మహేందర్ గారు కైవసం చేసుకున్నారు. ఈ లడ్డును దక్కించుకోవడం వెనుక ఆ భగవంతుని ఆశీర్వాదం ఉందని, లడ్డూ ప్రసాదం దక్కడం ఎంతో సంతోషంగా, అదృష్టంగా భావిస్తున్నానని సర్పంచ్ తెలిపారు. 9 రోజుల పాటు చండీ ఉపాసకులు శ్రీ రేవెల్లి రాజు శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో నిత్య పూజలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా లడ్డూ గ్రహీత సర్పంచ్ ఊటు పద్మ మహేందర్ గారికి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. రికార్డు స్థాయిలో లడ్డూ ప్రసాదం వేలం పాడడం గ్రామానికే గర్వకారణమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ సిద్దాల రమణ, మాజీ సర్పంచ్ ఇంజమూరి రామచంద్రారెడ్డి, బక్క అంజయ్య, చేగురి బీరప్ప, తల్లోజు నందీశ్వర్, ఎంపీటీసీ బక్క మల్లేష్, రేపని రవి, బండ వెంకటేష్, కుమ్మరి వెంకటేష్, శంకరి వెంకటేష్, బండ నర్సింహా, చేగురి మల్లేష్, బక్క వెంకటేష్, మున్నూరు సంజీవులు, శ్రీశైలం, శివ, పృథ్వీ, భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు "వాకలపూడి రంగరాయ ప్రసాద్" జన్మదిన వేడుకలు

అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయ ప్రసాద్ జన్మదిన వేడుకలు నిజాంపేట్ హిల్ కౌంటీలోని ఆయన నివాసంలో ఘనంగా జరుగగా జన్మ దిన వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై రంగరాయ ప్రసాద్ ని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మరింత ఆరోగ్యంగా ఉండి పార్టీకి కార్యకర్తలకు సమన్వయ కర్తగా వ్యవహరించి రంగరాయ ప్రసాద్ పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గల్లీ నుంచి ఢిల్లీకి విశ్వకర్మల శంఖారావం

ఆర్మూర్ లో 'విశ్వకర్మ ఏక్తా యాత్ర'కు ఘన స్వాగతం
పుష్పగిరి పాదయాత్రకు రాష్ట్ర ఉపాధ్యక్షులు మహిపాల్ చారి సంఘీభావం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబరు 24:

విశ్వకర్మల ఐక్యత, సామాజిక సాధికారత, రాజకీయ పునరేకికరణే లక్ష్యంగా సాగుతున్న 'విశ్వకర్మ ఏక్తా యాత్ర'కు ఆర్మూర్ పట్టణంలో అపూర్వ



స్వాగతం లభించింది. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ విశ్వనాథుల పుష్పగిరి నేతృత్వంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు తలపెట్టిన ఈ మహాపాదయాత్ర ఆర్మూర్ కు చేరుకుంది. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ మహిపాల్ చారి పాదయాత్ర నాయకుడు విశ్వనాథుల పుష్పగిరిని కలిసి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా మహిపాల్ చారి మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలోనే ఒక విశ్వకర్మ ఆర్గనైజేషన్ నుంచి 1700 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేపట్టడం ఇదే ప్రథమమన్నారు. సమాజ శ్రేయస్సు కోసం, విశ్వకర్మల సమస్యలపై పుష్పగిరి గారు గళమెత్తడం అభినందనీయమన్నారు. అనంతరం యాత్ర నిర్వాహకులు విశ్వనాథుల పుష్పగిరి మాట్లాడుతూ.. ఏడు రాష్ట్రాల గుండా 74 రోజుల పాటు సాగే ఈ యాత్ర ద్వారా దేశవ్యాప్త విశ్వకర్మల సాంస్కృతిక పూర్వ వైభవాన్ని, ఆర్థిక స్వావలంబనను చాటిచెబుతామన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు సాగే ఈ ఉప్పెనతో పాలకులలో చలనం తెచ్చి, సమస్యల పరిష్కారానికి ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మహిపాల్ చారిని పుష్పగిరి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘాల నాయకులు అంబిడి హన్మండ్లు, సుంకం శివకుమార్, నూనె సుదర్శన్, నర్సింలు, లింగం, సుద్దాల శీను, ఆర్మూర్ విశ్వబ్రాహ్మణులు మరియు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మల్కాజిగిరి జోనల్ కమిషనర్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి,సెప్టెంబరు 24 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి డివిజన్‌లో మహావీర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సచ్చిత్ గగ్వార్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అధికారులను సత్కరించి, ఉత్సవ ఏర్పాట్లను వివరించారు.



డీసీసీ అధ్యక్షుడి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి సన్మానించినపీసీసీ సభ్యుడు కిషన్

ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 24 సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిని పీసీసీ సభ్యుడు, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మున్నూరు కిషన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కిషన్ ఆకాంక్షించారు. మండల, గ్రామస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డిగ్రీ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంగి రమేశ్

మహేశ్వరం, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దోస్త్ ద్వారా సీట్లు పొందని విద్యార్థులకు ఇది చివరి అవకాశమని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా లోకల్ విద్యార్థులకు సెప్టెంబర్ 24, 25, 26 తేదీల్లో, నాన్-లోకల్ విద్యార్థులకు 28, 29 తేదీల్లోపు స్పాట్ అడ్మిషన్ల ద్వారా డిగ్రీలో చేరేందుకు అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంగి రమేశ్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో సైన్స్ విభాగంలో దోస్త్ అడ్మిషన్ల అనంతరం మిగిలిన ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్సెస్ గ్రూపులలో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. డిగ్రీ కోర్సులో చేరడం ఇదే ఆఖరి అవకాశం కాబట్టి, ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబర్ 26వ తేదీ ఉదయం 11 గంటల లోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలను సంప్రదించి అడ్మిషన్ పొందాలని కోరారు.



గుమ్మడవెల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

కందుకూరు, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో గణేష్ నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని నాలుగు వినాయక విగ్రహాలకు కురుమ సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం భక్తుల సమక్షంలో భారీ శోభాయాత్ర నిర్వహించి, గంగాదేవి జలాశయంలో గణనాథులను నిమజ్జనం చేశారు. ఈ శోభాయాత్రలో భక్తులు, యువకులు, గ్రామ ఆడపడుచులు ఎంతో ఉత్సాహంగా



పాల్గొని ఆటపాటలు, కోలాటాలు, నృత్యాలతో గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. దీంతో గ్రామమంతా భక్తి, ఆనందోత్సవాలతో సందడిగా మారింది. గత మూడు సంవత్సరాల నుండి లడ్డూ ప్రసాదాన్ని తుంట కుమార్ స్వీకరిస్తుండగా, ఈ ఏడాది రూ. 85 వేలకు లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి పంతులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులకు నిర్వాహకులు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

విద్యామయి కళాశాలలో ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

మహేశ్వరం బ్లాక్ వాలంటీర్ తిక్కల మణికుమార్

మహేశ్వరం, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

మేరా యువ భారత్ మహేశ్వరం బ్లాక్ వాలంటీర్ తిక్కల మణికుమార్ ఆధ్వర్యంలో విద్యామయి జూనియర్ కళాశాలలో పండిత్



దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ఇస్లావత్ రవి నాయక్, కొత్తగూడ గ్రామ సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డి, విద్యామయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎడ్ల బాలరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గొప్ప దేశభక్తుడని, దేశ సమైక్యత కోసం ఎంతగానో శ్రమించారని, ఆయన ప్రబోధించిన ఏకాత్మ మానవతా సిద్ధాంతం ద్వారానే భారతదేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పోటీల్లో ప్రథమ బహుమతి ఎండి జరీనా, ద్వితీయ బహుమతి, అర్చన, తృతీయ బహుమతి, అర్చన లు గెలుచుకోగా, వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా కందాడి శ్రీరామ్, అతిథులుగా మేరా యువ భారత్ రంగారెడ్డి జిల్లా సెలక్షన్ కమిటీ మెంబర్ బూర దిలీప్ గౌడ్, మాజీ వాలంటీర్లు సామ సురేందర్ రెడ్డి, ముయ్యాడా శివకుమార్, బిక్షపతి, చరణ్ గౌడ్, తేజ, కళాశాల లెక్చరర్లు రాము, శివ శంకర్, వేణుగోపాల్, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రద్దు చేసిన రూ.40 కోట్ల పనులను వెంటనే పునరుద్ధరించాలి

పహాడీషరీఫ్ లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం ,
సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి సర్కిల్ పరిధిలోని పహాడీషరీఫ్ ప్రాంతంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి బుధవారం పర్యటించారు. స్థానిక బస్తీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి, ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేరుకుపోయిన చెత్తను తొలగించడం లేదని, నాళాలు శుభ్రం చేయడం లేదని, తాగునీరు సరిగ్గా అందడం లేదని, విద్యుత్ సమస్యలు ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

బస్తీల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి:

జల్‌పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త పేరుకుపోవడంతో దోమలు పెరిగి చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్వచ్ఛ ఆటోలు ప్రతి బస్తీలో తిరుగుతున్నాయా లేదా అని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. బస్తీలను నిర్లక్ష్యం చేసి ఇతర ప్రాంతాలకే ప్రాధాన్యత ఇవ్వకూడదని, నాళాలను వెంటనే శుభ్రం చేయాలని కోరారు.

రద్దు చేసిన రూ.40 కోట్ల పనులను పునరుద్ధరించాలి:

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండీఏ, ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా జల్‌పల్లికి మంజూరై టెండర్లు పూర్తయిన దాదాపు రూ.40 కోట్ల పనులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. ఇందులో బస్తీలకు సంబంధించిన రూ.2 కోట్ల పనులు కూడా ఉన్నాయని, టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పునరుద్ధరించి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

సాదత్ నగర్ వాటర్ ట్యాంక్ ప్రారంభించాలి:

సాదత్ నగర్ లో నిర్మించిన భారీ వాటర్ ట్యాంక్ ను వెంటనే ప్రారంభించి తాగునీరు అందించాలని కోరారు. పైప్ లైన్లు ఉన్నా నీరు రావడం లేదని, ఈ ట్యాంక్ వాడకంలోకి వస్తే బస్తీల నీటి సమస్య తీరుతుందని అన్నారు. అలాగే విద్యుత్ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.

మహేశ్వరం పరిధిలో రూ.270 కోట్ల పనులు రద్దు:

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి, తుక్కుగూడ, మహేశ్వరం, కందుకూర్ ప్రాంతాల్లో గతంలో మంజూరైన సుమారు రూ.270 కోట్ల విలువైన అభివృద్ధి పనులు రద్దయ్యాయని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ నిధులను తిరిగి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జల్‌పల్లి బస్తీల సమస్యల శాశ్వత పరిష్కారానికి తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్ పై ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ వెంకట్రాం, డీఈ, ఏఈలు, విద్యుత్ శాఖ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



కాటేదాన్ బీజేపీ కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జనం

నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి



కాటేదాన్, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహానికి బుధవారం ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి వినాయకునికి సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సనాయీ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారితో కలిసి బీజేపీ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి కొలనులో వినాయక విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో నియోజకవర్గ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కాంగ్రెస్ సీనియర్ నేతలను మర్యాదపూర్వకంగా కలిసిన రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన



చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, అలాగే ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, డా. మల్లు రవి గార్లను వేర్వేరుగా కలిసి తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా నేతలు పారిజాత నర్సింహారెడ్డిని శాలువాలతో సత్కరించి, జిల్లాలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి రౌండ్ టేబుల్ సమావేశం

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 24.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సెప్టెంబర్ 25న గజ్వేల్‌లో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించడం, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరత, ప్రైవేట్ విద్యాసంస్థల ప్రభావం తదితర సమస్యలను చర్చించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మాజీ విద్యా కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అకునూరి మురళి చేపట్టిన తెలంగాణ విద్యా బస్సుయాత్రలో భాగంగా గురువారం జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో బడి నిద్ర నిర్వహించి, శుక్రవారం ఉదయం 10 గంటలకు గజ్వేల్ టీపీటీఎఫ్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.




సమావేశానికి రిటైర్డ్ ఐఏఎస్‌లు అకునూరి మురళి, చంపాలాల్, ప్రొఫెసర్ పద్మజ, రుబీనా, సృజన్ యాదవ్, ఢిల్లీ జేఎన్‌టీయూ నిఖిల్, విజయ, సాయి కృష్ణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విద్యను కాపాడేందుకు భాగస్వాములు కావాలని పి.శంకర్ కోరారు.

వడ్డేపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు. రూ.15,100కు లడ్డూ వేలం.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 24.

రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటలో రూ.15,100 ధర పలికింది. గతేడాది లడ్డూను దక్కించుకున్న సుగుణ--లక్ష్మయ్య దంపతులే ఈ ఏడాది కూడా లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. అనంతరం గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాలనీ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు.





వేలం పాటలో గణపతి లడ్డూను దక్కించుకున్న

డా: లక్ష్మి వీరమల్లు కుటుంబ సభ్యులు..

మేడిపల్లి సెప్టెంబర్ 24(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్ సాయి అనుశ్రీనగర్ పార్క్ వద్ద ఏర్పాటుచేసిన గణపయ్య నవరాత్రులు పూజలు అందుకుని ముగింపు సందర్భంగా లడ్డు వేలంపాటలో



కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు రాచెరువు పరిరక్షణ సమితి సభ్యులు సామాజిక కార్యకర్తల డా: లక్ష్మివీరమల్లు కుటుంబ సభ్యులు లడ్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా పది సంవత్సరాలనుండి మేము కాలనీ లో గణవతిని నెలకొల్పి అత్యంత భక్తిశ్రద్దలతో నవరాత్రులు పూజలు చేస్తున్నాము అని, ఇందుకు కాలనీ సభ్యులు కమిటీ సభ్యులు మహిళా మణులు పిల్లలు ఈ సారి కూడా పూజలు,కుంకుమా ర్చన,మహా అన్న ప్రసాద వితరణ,అట పాటలతో సందడి చేస్తూ పూజలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆదేవ దేవుడు వినాయకుని ఆశీస్సులు అందరికి అందాలని వేడుకున్నారు. కమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ వేలం పాటలో శ్రీనివాస్ రెడ్డి, బాపురెడ్డి,వీర బాబు,మల్లికార్జున రావు,మధుకర్, కృష్ణయ్య,మీశ్రా, రాకేష్,యాదగిరి, సత్యనారాయణ, గిరి,నర్సింహారావు, ఋషి గణేష్, సంతోష్,రమిత్, పురేందర్,సురేష్, సమ్మిరెడ్డి, సుదర్శన్,నవీన్ రెడ్డి,రత్నకర్ రెడ్డి, తదితరులు కుటుంబ సభ్యుల తో పాల్గొని గణపతి నిమజ్జనం దిగ్విజయం చేశారని అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు డా లక్ష్మివీర మల్లు కుటుంబ సభ్యులు.

రూ.3.17 లక్షలకు గణేష్ లడ్డూ వేలం

మల్కాజిగిరి, సెప్టెంబరు 24 (ప్రజా కలం ప్రతినిధి): ఈస్ట్ ఆనంద్‌బాగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజలు అందుకున్న 65 కిలోల గణేష్ లడ్డూ రూ.3,17,777లకు వేలంలో విక్రయమైంది. ఎల్‌కే ఆస్పత్రి చైర్మన్ జలంధర్ రెడ్డి ఈ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో బీకే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసోసియేషన్ గత 32 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం నిర్వహించగా స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని కృపతో స్థానిక ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పూజలు అందుకున్న లడ్డూను ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, స్థానికులతో కలిసి పంచుకుంటామని తెలిపారు. గణేశుడి ఆశీస్సులతో తమ వ్యాపారంతో పాటు వ్యవసాయ రంగంలోనూ అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

పోషకాహారంతోనే

ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం

ఘనంగా జాతీయ పోషకాహార వారోత్సవాలు

గజ్వేల్ నియోజకవర్గం: 24సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని ఖైలంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తానేదార్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మచ్చల కృష్ణ హాజరుకాగా,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత సమక్షంలో తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మచ్చల కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో జంక్‌ఫుడ్‌కు అలవాటుపడి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గర్భిణులు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్యానికి సమతుల్య పోషకాహారం ఎంతో అవసరమని పేర్కొంటూ,స్థానికంగా లభించే ఆకుకూరలు,కూరగాయలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు,గుడ్లు, పండ్లను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.తోటకూర, పుంటికూర వంటి ఆకుకూరల్లోని ఐరన్ రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుందని,మునగాకులోని క్యాల్షియం ఎముకలను బలోపేతం చేస్తుందని వివరించారు.గుడ్లు, ఆరోగ్యలక్ష్మి పాలు తల్లి,బిడ్డకు అవసరమైన పోషకాలు,శక్తిని అందిస్తాయని,బాలామృతం లడ్డూలు చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనకయ్య, అంగన్వాడీ టీచర్ రాధిక,అంగన్వాడీ సిబ్బంది,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐపీ ఏయూఎంలో 23% వృద్ధి

ఆగస్టులో రూ.18.62 లక్షల కోట్లకు పెరుగుదల.. రూ.32,297 కోట్లకు నెలవారీ సమీకరణలు

10.75 కోట్లకు చేరిన ఎస్ఐపీ ఖాతాలు: ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ నివేదిక

ముంబై, సెప్టెంబరు 24: దేశంలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) పెట్టుబడుల జోరు కొనసాగుతోంది. 2026 ఆగస్టులో ఎస్ఐపీ ద్వారా మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) ఏడాది ప్రాతిపదికన 23% పెరిగి రూ.18.62 లక్షల కోట్లకు చేరింది. ఎస్ఐపీ పెట్టుబడుల స్థిరమైన ప్రవాహంతో పాటు ఖాతాల సంఖ్య పెరగడం ఇందుకు దోహదపడింది. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇండియా తాజా మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. 2026 ఆగస్టులో నెలవారీ స్థూల ఎస్ఐపీ సమీకరణలు 14% పెరిగి రూ.32,297 కోట్లకు చేరాయి. ఎస్ఐపీ ఖాతాల సంఖ్య 12.1% వృద్ధితో 10.75 కోట్లకు పెరిగింది. ఆగస్టుతో ముగిసిన 12 నెలల్లో ఎస్ఐపీ ద్వారా మొత్తం పెట్టుబడుల ప్రవాహం 17% పెరిగి రూ.3.70 లక్షల కోట్లకు చేరింది.

రెండేళ్ల గరిష్ఠానికి ఎస్ఐపీ వాటా

ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోనూ ఎస్ఐపీ పెట్టుబడుల ప్రాధాన్యం పెరిగింది. 2026 ఆగస్టులో ఈక్విటీ ఏయూఎంలో ఎస్ఐపీ ఏయూఎం వాటా 30.7%కి చేరింది. 2024 ఆగస్టులో ఇది 27.4%గా ఉంది. అలాగే స్థూల ఈక్విటీ పెట్టుబడుల ప్రవాహాల్లో ఎస్ఐపీల వాటా 43%కి చేరి రెండేళ్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. 2024 ఆగస్టులో ఇది 24%గా ఉండేది.

మూడేళ్లలో భారీ పెరుగుదల

నెలవారీ ఎస్ఐపీ పెట్టుబడుల ప్రవాహం గణనీయంగా పెరిగింది. రూ.19,187 కోట్ల స్థాయి నుంచి రూ.32,297 కోట్లకు చేరింది. ఇదే సమయంలో మొత్తం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఏయూఎం 15.8% వృద్ధి చెందగా.. ఈక్విటీ, హైబ్రిడ్ ఫండ్ల ఏయూఎం 18.5% పెరిగింది. పాసివ్ ఫండ్ల ఏయూఎం 27.2% వృద్ధి చెందింది. గోల్డ్ ఈటీఎఫ్, సిల్వర్ ఈటీఎఫ్ ఏయూఎంలు వరుసగా 2.6 రెట్లు, 3.3 రెట్లు పెరిగాయి.

రూ.7,110 కోట్ల ఎన్ఎఫ్ఓల సమీకరణ

2026 ఆగస్టులో కొత్త ఫండ్ ఆఫర్ల (ఎన్ఎఫ్ఓ) ద్వారా రూ.7,110 కోట్ల సమీకరణ జరిగింది. గత 11 నెలల్లో ఒక్క నెలలో నమోదైన అత్యధిక ఎన్ఎఫ్ఓ సమీకరణ ఇదేనని నివేదిక పేర్కొంది.

ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లకు ఆదరణ

ఆగస్టుతో ముగిసిన 12 నెలల్లో ఈక్విటీ ఫండ్ కేటగిరీల్లో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లు రూ.89,087 కోట్ల నికర విక్రయాలతో ముందంజలో నిలిచాయి. స్మాల్ క్యాప్ ఫండ్లు రూ.62,331 కోట్లు, మిడ్ క్యాప్ ఫండ్లు రూ.61,016 కోట్లు, మల్టీ క్యాప్ ఫండ్లు రూ.33,815 కోట్లు, సెక్టోరల్, థీమాటిక్ ఫండ్లు రూ.19,234 కోట్ల నికర విక్రయాలను నమోదు చేశాయి. డెట్ విభాగంలో లిక్విడ్ ఫండ్లు రూ.1,48,876 కోట్ల నికర విక్రయాలతో అగ్రస్థానంలో ఉన్నాయి. సెక్టోరల్ డెట్ ఫండ్లు రూ.583 కోట్లు, క్రెడిట్ రిస్క్ ఫండ్లు రూ.557 కోట్ల నికర విక్రయాలను నమోదు చేశాయి. ఇతర డెట్ ఫండ్ కేటగిరీల్లో నికర పెట్టుబడుల ఉపసంహరణ నమోదైంది.

హైబ్రిడ్, ఈటీఎఫ్‌లలోనూ వృద్ధి

హైబ్రిడ్ ఫండ్లలో మల్టీ-అసెట్ అలొకేషన్ ఫండ్లు రూ.68,519 కోట్ల నికర విక్రయాలతో ముందున్నాయి. ఆర్బిట్రేజ్ ఫండ్లు రూ.27,188 కోట్లు, బ్యాలెన్స్‌డ్/అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్లు రూ.19,554 కోట్ల నికర విక్రయాలను నమోదు చేశాయి. ఇదే కాలంలో ఈటీఎఫ్‌లు రూ.1,16,997 కోట్ల నికర విక్రయాలను సాధించాయి.

15 రెట్లు పెరిగిన ఎస్ఐఎఫ్ ఏయూఎం

స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్లు (ఎస్ఐఎఫ్‌లు) వేగంగా విస్తరిస్తున్న విభాగంగా నిలిచాయి. 2026 ఆగస్టు నాటికి 11 నెలల్లో ఎస్ఐఎఫ్‌ల ఏ యూఎం 15 రెట్లు పెరిగి రూ.31,175 కోట్లకు చేరింది. సానుకూల నికర పెట్టుబడుల ప్రవాహంతో పాటు పథకాల సంఖ్య ఎనిమిది రెట్లు పెరగడం ఇందుకు కారణమని నివేదిక తెలిపింది.

తెలంగాణ ఏయూఎంలో 19.19% వృద్ధి

రాష్ట్రాల వారీగా 2026 ఆగస్టుతో ముగిసిన 12 నెలల్లో సగటు ఏయూఎం వృద్ధిలో న్యూఢిల్లీ 37.85%తో ముందుంది. తెలంగాణ 19.19% వృద్ధితో తర్వాతి స్థానంలో ఉండగా, రాజస్థాన్ 15.44% వృద్ధిని నమోదు చేసింది.

పెరుగుతున్న చిన్న ఏఎంసీల వాటా

టాప్-10 అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల వెలుపల ఉన్న ఏఎంసీల వాటా కూడా పెరుగుతోంది. పరిశ్రమ మొత్తం ఏయూఎంలో వీటి వాటా 2018 డిసెంబరులో 17.3% నుంచి 2026 జూన్ నాటికి 24.3%కి పెరిగింది. దేశీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో పోటీ విస్తరిస్తున్న తీరును ఈ గణాంకాలు సూచిస్తున్నాయని నివేదిక పేర్కొంది.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి"

అంటూ గణనాథుడికి ప్రత్యేక పూజలు

బాలాపూర్ మహాగణపతిని దర్శించుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మహేశ్వరం సెప్టెంబర్ 24 (ప్రజా కలం)

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి అంటూ గణనాథుడికి ప్రత్యేక పూజలు కేటీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బాలాపూర్ మహాగణపతిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దర్శించుకు న్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిలతో కలిసి బాలాపూర్ గణేష్ మండపానికి చేరుకున్న కేటీఆర్ కు ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, మండప అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనం తరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కేటీఆర్ మొక్కుకున్నారు. దర్శనం అనంతరం ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి కేటీఆర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రసిద్ధ బాలాపూర్ లడ్డూను ప్రసాదంగా అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలు, కులాలు, మతాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని, శాంతిభద్రతలు సక్రమంగా ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలంతా తమ పిల్లాపాపలతో సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన కేటీఆర్, తెలంగాణకు మళ్లీ మంచి రోజులు వస్తాయనే పూర్తి నమ్మకం ఉందన్నారు. వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్రానికి ఉన్న అన్ని విఘ్నాలు తొలగిపోయి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాలాపూర్ మహాగణపతిని దర్శించుకోవడంతో మండపం వద్ద భారీ సందడి నెలకొంది. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, భక్తులు తరలివచ్చారు.

చిరిగింత పారిజాత నర్సింహారెడ్డిని

సన్మానించిన లేమూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

లేమూర్ గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి

జిల్లా జనరల్ సెక్రటరీ డిల్లి శ్రీధర్ ముదిరాజ్

మహేశ్వరం, సెప్టెంబర్ 24, (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన చిరిగింత పారిజాత నర్సింహారెడ్డి ని లేమూర్ గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ డిల్లి శ్రీధర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా



కలిసి ఘనంగా సన్మానించారు.శాలువాతో సత్కరించి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, అన్ని నియోజకవర్గాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో లేమూర్ గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు కొండారెడ్డి,



జిల్లా జనరల్ సెక్రటరీ దిల్లి శ్రీధర్ ముదిరాజ్, లేమూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహ్మద్ రహీమ్, సీనియర్ నాయకులు అఖిల్ అహ్మద్, సాయికిరణ్ గౌడ్, ఎస్.సి సెల్ అధ్యక్షులు డప్పు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనుభవజ్ఞులు, సీనియర్ నాయకులు అయిన పారిజాత నర్సింహారెడ్డి కి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని, ఆయన నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలకు అండగా నిలుస్తారని ఆకాంక్షించారు.

ఫ్యూచర్ సిటీ విలీనానికి సబితమ్మ అనుకూలం..

మరి సర్పంచులు వ్యతిరేకమా?

బీఆర్ఎస్ ది రెండు నాలుకల ధోరణి

మహేశ్వరం అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యమా?

ఐఎన్టీయూసీ మహేశ్వరం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడి శివ ధ్వజం

మహేశ్వరం,
సెప్టెంబర్ 24, (ప్రజా కలం):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ పార్టీ కావాలనే రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తూ మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతోందని ఐఎన్టీయూసీ మహేశ్వరం నియోజకవర్గ కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడి శివ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

సబితమ్మ ఒక మాట..
సర్పంచులు ఇంకో మాట:

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం పరిధిలోని గ్రామాల విలీనం విషయంలో బీఆర్ఎస్ నాయకుల్లో స్పష్టత లేదని ఆయన విమర్శించారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒకవైపు మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి ఫ్యూచర్ సిటీ విలీనానికి తాము అనుకూలమని లేఖ ఇచ్చామని బహిరంగంగా చెబుతున్నారు.కానీ అదే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు మాత్రం జనరల్ బాడీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ఫ్యూచర్ సిటీ విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ విలీనానికి ఒప్పుకోబోమని తీర్మానాలు చేస్తున్నారు. ఇదేమి పద్ధతి అని నడికుడి శివ ప్రశ్నించారు.

అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారు?

మహేశ్వరం పరిధిలో ఉన్న గ్రామాలన్నీ ఫ్యూచర్ సిటీలో విలీనం అయితే రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యం, విద్య, వైద్యం, ఐటీ కంపెనీలు, పరిశ్రమలు వచ్చి వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, భూముల రేట్లు పెరిగి రైతులు, సామాన్య ప్రజలు ఆర్థికంగా బలపడతారని మహేశ్వరం ప్రజలు ఆశగా



ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇలాంటి అభివృద్ధిని అడ్డుకోవడం ద్వారా బీఆర్ఎస్ నాయకులకు వచ్చే లాభం ఏమిటని నిలదీశారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకోవడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందా? మీ రెండు నాలుకల ధోరణిని, అభివృద్ధి నిరోధక వైఖరిని మహేశ్వరం ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

రమణాకర్ కుటుంబాన్ని

పరామర్శించిన కప్పర ప్రసాదరావు

గజ్వేల్: 24సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

ఇటీవల రమణాకర్ తల్లి మృతి చెందడంతో బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు.మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,ఎండోమెంట్ బీజేపీ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలి

అక్రమంగా సంపాదించిన ఆస్తులను పంచాలి: డాక్టర్ పిడమర్తి రవి



మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 24 (ప్రజాకలం) :

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు, డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబం అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఉద్యమకారులకు పంచాలని కోరారు. పాలమూరు యూనివర్సిటీలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.

ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వంలో సముచిత గుర్తింపు, గౌరవం లభిస్తుందనే నమ్మకం ఉందని రవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు లక్షలాది మంది ఓటర్లను చైతన్యపరిచిన వ్యక్తులని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్, ఆయన కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు.

ఉద్యమకారులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, బస్సు పాసులు, 250 గజాల ఇంటి స్థలం, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు, గౌరవం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం, రాములు నాయక్, జితేందర్‌రెడ్డితో పాటు మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఎండీ అన్వర్, నిజ్జన రమేష్, ఎండీ రహీం, బుర్ర సురేష్, గడ్డమీది గోపాలకృష్ణ, బోరెల్లి సురేష్, మిట్ట యాదయ్య, దినేష్, కృష్ణ, పోలే నరేందర్, పాలమూరు యూనివర్సిటీకి చెందిన ఉద్యమకారులు, అప్పటి ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

బిల్డింగ్ అనుమతుల పెండింగ్ ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలి

- ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



మల్కాజిగిరి, సెప్టెంబరు 24 (ప్రజా కలం ప్రతినిధి):

బిల్డింగ్ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎంఎంసీ ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జోన్‌ల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు.

అసిస్టెంట్ సిటీ ప్లానర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్డింగ్ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ దరఖాస్తులతో పాటు చీఫ్ సిటీ ప్లానర్, అదనపు చీఫ్ సిటీ ప్లానర్ల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. ఎక్కువ కాలంగా ఫైళ్లను పెండింగ్‌లో ఉంచడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్.. నిర్దీత సమయంలో దరఖాస్తులను పరిశీలించి, తదుపరి స్థాయికి పంపించాలని ఆదేశించారు.

అన్ని లోపాలను ఒకేసారి తెలియజేయాలి

దరఖాస్తుల పరిశీలనలో ఏవైనా లోపాలు లేదా అదనపు పత్రాలు అవసరమైతే వాటన్నింటినీ ఒకేసారి దరఖాస్తుదారులకు తెలియజేయాలని కమిషనర్ సూచించారు. విడతల వారీగా ఒక్కో లోపాన్ని తెలియజేస్తూ ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పవద్దని స్పష్టం చేశారు. పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించాలని ఆదేశించారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో ఫీజు చెల్లింపునకు సంబంధించిన సమాచారం అందిన వారికి నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫీజు చెల్లించిన దరఖాస్తులను తదుపరి ప్రక్రియలో ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజలకు అందించే బిల్డింగ్ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు, ఎల్ఆర్ఎస్ సేవలను వేగవంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, అదనపు చీఫ్ సిటీ ప్లానర్ రంజిత్ కుమార్, ఎల్ఏఓ సరిత, ఏసీపీలు నరేష్, భాగ్యలక్ష్మి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భూమి ఉండకూడదా

రెడ్లకే ఉండాలా..?

నా వారసత్వ భూమి పై నాకు హక్కు లేదా

- భూమి కోసం దళిత మహిళలని చూడకుండా బెదిరింపులు
- వారసత్వ భూమి కోసం దళిత ఒంటరి మహిళ న్యాయపోరాటం
- వక్ఫ్ గెజిట్ ను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించిన లక్ష్మి
- అండగా నిలవాలని వేడుకోలు

మహేశ్వరం, సెప్టెంబర్ 24, (ప్రజా కలం):

దళితులకు భూమి ఉండకూడదా రెడ్లకే ఉండాలా.. అని మహేశ్వరం మండలం కొంగర ఖుర్ద్-ఎ గ్రామానికి చెందిన లక్ష్మి ప్రశ్నించారు. వారసత్వంగా వచ్చిన భూమి కోసం ఒక దళిత ఒంటరి మహిళ చేస్తున్న న్యాయపోరాటం మహేశ్వరం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మహేశ్వరం మండలం కొంగర ఖుర్ద్-ఎ గ్రామానికి చెందిన లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 50-60 ఏళ్ల క్రితం తన తండ్రి సత్యనారాయణకు కొంత భూమి లభించింది. ఆ భూమికి సంబంధించిన పాత పత్రాలన్నీ తన వద్ద భద్రంగా ఉన్నాయని ఆమె తెలిపారు. తండ్రి మృతి చెంది సుమారు 20 ఏళ్లు అవుతోందని, తాను ఆయనకు ఏకైక కుమార్తెనని చెప్పారు. 15 ఏళ్ల క్రితం తండ్రి బ్యాగులో ఆ భూమి పత్రాలు లభించడంతో, తన హక్కును కాపాడుకునేందుకు రెవెన్యూ అధికారులను, న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా, న్యాయస్థానం తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని లక్ష్మి వెల్లడించారు. అయితే కోర్టు ఉత్తర్వులు చేతిలో ఉన్నప్పటికీ, భూమిపైకి వెళ్లేందుకు ప్రయత్నించగా కొంతమంది వ్యక్తులు అడ్డుకుని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు.

వక్ఫ్ గెజిట్ పై హైకోర్టులో పిటిషన్:

ఈ భూమి వివాదంలో కీలక మలుపు వక్ఫ్ గెజిట్. కొంగర ఖుర్ద్-ఎ గ్రామంలోని సర్వే నంబర్లు 49, 50, 51, 52, 54, 55, 56, 57, 193, 194 లలోని సుమారు 17 ఎకరాల భూమిని 08.02.2007న వెలువడిన వక్ఫ్ గెజిట్ అదనపు నోటిఫికేషన్ లో చేర్చడాన్ని సవాల్ చేస్తూ లక్ష్మి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో 2026 మే 4న విచారణ జరగ్గా, పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి కీలక విషయాన్ని తీసుకువచ్చారు. ఇదే అంశంపై, ఇదే గెజిట్ ను గతంలోనే హైకోర్టు రద్దు చేసిందని తెలిపారు. http://W.P.No.7567/2022 లో 18.07.2024న, అలాగే హెచ్టిటిపి :// డబ్ల్యూ టి పి నెంబర్ .19341/2024 లో



10.09.2024న హైకోర్టు ఇదే వక్ఫ్ గెజిట్ ను రద్దు చేస్తూ స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిందని కోర్టుకు నివేదించారు. అయినప్పటికీ అధికారులు తమ భూమిని ఇప్పటికీ నిషేధిత జాబితాలోనే ఉంచారని, దీంతో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబం దళిత వర్గానికి చెందినదని, తన వెనుక ఎవరూ లేరు అనే ఉద్దేశంతోనే కొందరు తన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, కులం పేరుతో దూషిస్తూ మానసికంగా వేధిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. కోర్టు తీర్పు ఉన్నా అమలు కావడం లేదని, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి తన వారసత్వ భూమిని తనకు అప్పగించి న్యాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు.

నకిలీ నెంబర్ ప్లేట్‌తో వాహనం

-ఇద్దరిపై కేసు-చాసిస్ నెంబర్ పరిశీలనతో అసలు విషయం వెలుగులోకి



మెదక్ సెప్టెంబర్ 24 (ప్రజాకలం ప్రతినిధి) నకిలీ నెంబర్ ప్లేట్‌తో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు కౌడిపల్లి ఎస్ఐ అమర్ తెలిపారు. ధర్మసాగర్ వద్ద పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో జంగం శ్రీశైలం, రవీందర్ యాక్టివా వాహనంపై అక్కడికి వచ్చినట్లు ఎస్ఐ తెలిపారు. వాహనం నెంబర్ ప్లేట్‌పై ఉన్న నెంబర్ కు సంబంధించిన చలాన్ల వివరాలను పరిశీలించగా ఎలాంటి సమాచారం లభించలేదన్నారు. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు వాహనం చాసిస్ నెంబర్ ఆధారంగా వివరాలను పరిశీలించగా, ఆ చాసిస్ నెంబర్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్ వేరుగా ఉన్నట్లు గుర్తించారని ఎస్సై తెలిపారు. విచారణలో అసలు వాహన యజమానికి శ్రీశైలం, రవీందర్‌లతో ఎలాంటి సంబంధం లేదని తేలిందన్నారు. నకిలీ నెంబర్ ప్లేట్‌ను ఉపయోగించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి, వాహనానికి సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై అమర్ పేర్కొన్నారు.

అందరి చూపు బాలాపూర్ లడ్డు పైనే

- ఈసారి బాలాపూర్ లడ్డు రికార్డు ధర పలుకుతుందా
- బాలాపూర్ గణేశుడు నిమజ్జనానికి సర్వం సిద్ధం
- ఈసారి బాలాపూర్ లడ్డు వేలంపాట లో భారీగా పోటాపోటీ ఉండొచ్చు
- భారీ భద్రత మధ్య బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం
- బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి





మహేశ్వరం/బాలాపూర్, సెప్టెంబర్ 24 (ప్రజా కలం):

తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంపాటకు ముహూర్తం ఆసన్నమైంది. ఏటా లక్షలాది మంది భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే బాలాపూర్ లడ్డూ వేలం ఈసారి కొత్త రికార్డు సృష్టించబోతోంది. బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి అధికారులు, ఉత్సవ సమితి సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గత ఏడాది బాలాపూర్ లడ్డూ ఏకంగా రూ. 30 లక్షలకు పైగా పలికి సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఈసారి ఆ రికార్డును బద్దలు కొట్టి 35 లక్షల మార్క్ దాటుతుందా అనే ఉత్కంఠ నెలకొంది.

వేలంలో భారీ పోటీ:

బాలాపూర్ లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా, వ్యాపార వృద్ధికి చిహ్నంగా భావిస్తారు. అందుకే ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు ఈ వేలంలో పోటీపడుతున్నారు.

ఈసారి కూడా వేలంలో భారీగా పోటాపోటీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ "బాలాపూర్ గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం చేశాం. పోలీసులు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేశాం. లడ్డూ వేలంపాటకు విశేష స్పందన వస్తోంది. ఈసారి కూడా లడ్డూ రికార్డు ధర పలకడం ఖాయం" అని అన్నారు. భక్తుల తాకిడి దృష్ట్యా భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, బాలాపూర్ గణేష్ శోభాయాత్రకు ముందే లడ్డూ వేలం పాట నిర్వహించనున్నారు.

వినాయకుడి పూజలో ఎస్సై పోచయ్య

ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 24 మెదక్ జిల్లా రేగోడు గ్రామంలో భవాని టెంట్ హౌస్ వద్ద వినాయకుడి పూజకు రేగోడు ఎస్సై పోచయ్య పాల్గొన్నారు వినాయకుడి పూజకు వచ్చినటువంటి భక్తులకు ప్రసాదాలు అందజేశారు అనంతరం చాకలి వీరేశం అన్న ప్రసాదం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గున్న సంగమేశ్వర్ గుప్తా సి అర్ పి సంతోష్ కుమార్ జీవిత బీమా సంస్థ ఏజెంట్ రాధా కిషన్ దశరథ్ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



గణేష్ మండపాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, సెప్టెంబరు 24 (ప్రజా కలం ప్రతినిధి): మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, ఆర్టీసీ కాలనీ, ఓల్డ్ సఫిల్‌గూడ, సంతోషిమాత కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓల్డ్ సఫిల్‌గూడలో శ్రీ సంతోషిమాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్,వెంకన్న, చుంకు శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, రఘు యాదవ్, సంపత్ గౌడ్, యూసుఫ్ భాయ్, బాల్‌రాజ్ యాదవ్, ఆశా, జాన్‌బీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

పాఠశాల బస్సు టైర్ కింద పడి ఆరేళ్ల విద్యార్థిని మృతి

బస్సు వెనక్కి తీస్తుండగా ప్రమాదం

మెదక్ సెప్టెంబర్ 24 (ప్రజాకలం ప్రతినిధి) పాఠశాల బస్సు టైర్ కింద పడి ఆరేళ్ల విద్యార్థిని మృతి చెందిన విషాద ఘటన మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.జంగరాయికి చెందిన బొమ్మరబోయిన కృష్ణ--లావణ్య దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారి చిన్న కుమార్తె కీర్తన (6) చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యూకేజీ చదువుతోంది. రోజువారీగా గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లిన కీర్తన. సాయంత్రం పాఠశాల బస్సులో ఇంటికి తిరిగి వచ్చింది. గ్రామంలో ఇంటి సమీపంలో బస్సు ఆగడంతో కీర్తన బస్సు దిగి ముందుకు నడుచుకుంటూ వెళ్తుండగా, డ్రైవర్ బస్సును వెనక్కి తీస్తున్న సమయంలో బంపర్ తగిలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో చిన్నారి అదుపుతప్పి బస్సు వెనుక టైర్ కింద పడిపోయింది.ఈ ప్రమాదంలో కీర్తనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు చిన్నారిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కీర్తన మృతితో జంగరాయి గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.



యంగ్ స్టార్ యూత్ గణేశుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కప్పర ప్రసాదరావు

గజ్వేల్ : 24 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుని మండపాన్ని బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాదరావు సందర్శించి,



గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఎండోమెంట్ బీజేపీ సెల్ కన్వీనర్ కాశమైన సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు పరామర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 24 (ప్రజా కలం ప్రతినిధి): ముషీరాబాద్ ఎమ్మెల్యే



ముఠా గోపాల్ మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న మాజీ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేషం మల్లేష్, నాయిని దేవేందర్ రెడ్డి, సిరిగిరి శ్యామ్, కల్వ గోపి, నేత శ్రీనివాస్, జంగం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్‌లో అత్యంత భారీ భద్రతా లోపం

విశాఖపట్టణం: విశాఖపట్నం ప్రతిష్ఠాత్మక స్టీల్ ప్లాంట్‌లో అత్యంత భారీ భద్రతా లోపం బయటపడింది. ఏకంగా నకిలీ ఐడెంటిటీ కార్డులు సృష్టించి, ప్లాంట్‌లో పనిచేస్తున్న నిజమైన ఉద్యోగుల్లా లోపలికి ప్రవేశిస్తూ విలువైన కాపర్ వైర్లను చోరీ చేస్తున్న ఒక కిలాడీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల కళ్లుగప్పి ఈ తరహా చోరీలకు పాల్పడుతుండటం సంచలనం సృష్టిస్తోంది.స్టీల్ ప్లాంట్ ఆవరణ నుంచి ఏకంగా 300 కేజీల బరువైన విలువైన కాపర్‌ను గుట్టుచప్పుడు కాకుండా బయటకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా, భద్రతా సిబ్బంది , పోలీసులు అప్రమత్తమై ఈ ముఠాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి చోరీ చేసిన భారీ కాపర్ మెటీరియల్‌తో పాటు, దొంగతనాలకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు విశాఖ మిడియా వర్గాలు వెల్లడించాయి.పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ దొంగతల వెనుక నడుస్తున్న మైండ్ గేమ్‌ను చూసి అధికారులు సైతం విస్తుపోయారు. స్టీల్ ప్లాంట్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న అసలైన ఉద్యోగుల ఐడీ కార్డులను సేకరించి, వాటిపై ఉన్న ఫోటోలు, వివరాలను మార్ఫింగ్ చేశారు. అంతేకాకుండా, ప్లాంట్ బందోబస్తు చూసే సీఐఎస్ఎఫ్ అధికారులకు చెందిన నకిలీ రబ్బర్ స్టాంపులను ప్రత్యేకంగా తయారు చేసి, అసలైన వాటిని తలపించేలా ఫేక్ ఐడీ కార్డులను రూపొందించినట్లు తేలింది.

ఈ ఘరానా చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను పోలీసులు అధికారికంగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిని పైడిపాటి వెంకట భార్గవ్, పోతిన శ్రీకాంత్, ఇసుకపల్లి నాగేంద్ర వర్మ, గర్తియ రవి శంకర్, బంగారు సతీష్ కుమార్, ఇసుకపల్లి వంశీ, నవాబు యువరాజుగా గుర్తించారు.

నయీం హత్య కేసులో మరో ముగ్గురి అరెస్ట్

-ప్రధాన సూత్రధారి ఉమామహేష్ సహా ఇద్దరి అరెస్ట్ - అదుపులో మొత్తం 11 మంది నిందితులు

బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో రౌడీషీటర్ మహమ్మద్ నయీం హత్య కేసులో పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారి సహా ముగ్గురిని నాగోల్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. ఖమ్మంకు చెందిన కె.ఉమామహేష్ అలియాస్ జేకే మహేష్ (34), సాయినగర్‌కు చెందిన మహమ్మద్ మున్నా అలియాస్ బోలె (47), ఖమ్మం జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన దుగ్గిరాల కార్తీక్ (29)లను ఎల్.బి.నగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఈ నెల 14న బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీమ్‌పై నిందితులు వేటకొడవళ్లతో దాడి చేసి హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఈ నెల 16న ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన సూత్రధారి ఉమామహేష్ మాత్రం అప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. తాజాగా అతడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. నయీం, ఉమామహేష్ బాల్య స్నేహితులు. చిన్నతనం నుంచే నేరాలకు పాల్పడటంతో ఇల్లందు పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొంతకాలంగా ఇల్లందు, కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు చేస్తూ ఉండేవారు. ఓ రియల్ ఎస్టేట్ సెటిల్మెంట్లో విభేదాలు రావడంతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా, ఉమా మహేష్ ఖమ్మంలో సోలార్ ప్యానల్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కాగా ఇద్దరి మధ్య ఏర్పడిన విభేదాలు ఒకరిపై ఒకరు కక్ష పెంచుకునేలా దారితీసింది. నయీంను హత్య చేసేందుకు ఈ నెల 13న ఖమ్మంలోని ఓ హోటల్‌లో ఉమా మహేష్ తన అనుచరులతో కలిసి పథకం రచించి మరుసటి రోజు ఖమ్మం నుంచి నిందితులు కారులో హైదరాబాద్‌కు చేరుకున్నారు. మున్నా ద్వారా నయీంకు ఫోన్ చేసి అతడి ఆచూకీ తెలుసుకున్నారు. బండ్లగూడ సుప్రీం వైన్స్‌లో నయీం ఉన్నట్లు నిర్ధారించుకుని అక్కడికి వెళ్లి అతడి కళ్లలో కారం చల్లి వెంబడించిన నిందితులు.. హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ఇప్పటికే ఎనిమిది మంది అరెస్టు కాగా.. తాజాగా మరో ముగ్గురి అరెస్టుతో మొత్తం అరెస్టుల సంఖ్య 11కు చేరింది. కాగా ఈ కేసులో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, ఐపీఎస్ బి.సుమతి ఆదేశాలతో ఎల్.బి.నగర్ డీసీపీ బి.అనురాధ, ఎస్ఓటి ఏసీపీ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో నాగోల్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితుల కోసం విస్తృతంగా గాలింపు చేపట్టి ప్రధాన సూత్రధారి ఉమామహేష్‌తో పాటు మరో పదిమంది నిందితులను అరెస్టు చేసినట్లు నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు.

బ్యాంకుల సేవలపై కేజీబీవీ విద్యార్థులకు అవగాహన సదస్సు

చాగలమర్రి : బ్యాంకుల్లో అందిస్తున సేవలపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వృతి విద్య కోర్సులు బాగంగా – ఐటి ఐటీఈఎస్ ట్రైనర్ గా పనిచేస్తున్న భువనేశ్వరి దేవి కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులను పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ను సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి బ్యాంక్ సిబ్బంది విద్యార్థులకు కంప్యూటర్లో అకౌంట్లను ఏ విధంగా ఓపెన్ చేయాలని తదితర అంశాలను క్షుప్తంగా వివరించారు. అనంతరం పట్టణంలోని కస్తూర్బా పాఠశాల నుంచి" బ్యాంకింగ్ సేవలు విద్యార్థులకు అవగాహన సదస్సు" అనే కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకులు అందిస్తున్నటువంటి ఎన్నో రకాల సేవల గురించి అవసరం ఎంతైనా ఉందని అన్నారు మైనర్ స్టూడెంట్లకు బ్యాంకులు ఎలాంటి డిపాజిట్ అమౌంట్ లేకుండా జీరో అకౌంట్లను అందిస్తురన్నారు . ప్రతి విద్యార్థికి సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు వాటి రకాలు ఏ విధంగా వాటిని బ్యాంకులలో ప్రారంభించాలి లాంటి విషయాల గురించి, బ్యాంకుల అందిస్తున్న డిజిటల్ సేవలైన యుపిఐ, మొబైల్ బ్యాంకింగ్ గురించి తప్పక అవగాహన కలిగి ఉండాలని అంతేకాకుండా చిన్న మొత్తాలతో పెట్టుబడులను ఎలా ప్రారంభించాలి ? వాటి ప్రాముఖ్యతలను గురించి ఆయన విద్యార్థులకు తెలిపారు. ప్రాధమిక స్థాయి విద్యార్థుల నుంచి విదేశాల్లో చదువుకునే ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు వివిధ రకాల రుణాలు, ఇతర సేవలను బ్యాంకులో అందిస్తున్న తీరును వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రతి ఒక్కరికి అరచేతిలోనే బ్యాంక్ సేవలు లభ్యమవుతున్నాయన్నారు ఇలాంటి సేవల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రస్తుతం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో కొందరు సైబర్ నేరాలను పాల్పడుతున్నారని విద్యార్థులు వారి తల్లితండ్రులు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ బ్యాంక్ అధికారి కూడా ఖాతాదారుల యొక్క వ్యక్తిగత వివరాలను ఏటిఎం పిన్ నంబర్లను మొబైల్ ఓటిపిలను అడగరని, అలా అడిగారంటే డబ్బులు కాజేసేవారని అలాంటి ఫోన్ కాల్స్ కు. మెసేజ్లకు స్పందించకూడదని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ యం.స్వప్న కుమారి , ఐటి ఉపాధ్యాయులు భువనేశ్వరి దేవి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి , అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

ఆత్మరక్షణలోకి బీఆర్ఎస్

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా తీవ్రమైన సామాజిక సమీకరణాల పోరుగా రూపాంతరం చెందుతోంది. కేసీఆర్ కుటుంబంపై కేవలం అవినీతి, భూదోపిడి అనే కోణంలోనే కాకుండా.. తెలంగాణలో దశాబ్దాల పాటు సాగిన గడీల పాలన , దొరల అరాచకాలు అనే సామాజిక భయాన్ని ప్రజల మనసుల్లో బలంగా నాటడానికి కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇటీవల కేసీఆర్ ను ఉద్దేశించి చేసిన తీవ్ర వ్యాఖ్యలు, ఆపై వచ్చిన విమర్శలు.. దానికి కౌంటర్ గా వెలమ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుంటూ ఆయన చేసిన హెచ్చరికలు కొత్త రాజకీయానికి కారణంగా కనిపిస్తున్నాయి.తెలంగాణ చరిత్రను పరిశీలిస్తే బడుగు, బలహీన వర్గాలు గడీల ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటాలకు సుదీర్ఘమైన నేపథ్యం ఉంది. తెలంగాణ ఉద్యమం ద్వారా ఆ సామాజిక అసంతృప్తి తాత్కాలికంగా పక్కకు వెళ్లినప్పటికీ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్ణయాధికారాలన్నీ ఒకే కుటుంబం, నిర్దిష్ట సామాజిక వర్గం చేతుల్లోనే కేంద్రీకృతమయ్యాయనే భావన బీసీ, దళిత వర్గాల్లో బలంగా నాటుకుపోయింది. ఇప్పుడు ఇదే చారిత్రక అసంతృప్తిని ఆసరాగా చేసుకుని, కేసీఆర్ కుటుంబాన్ని కేవలం ఒక రాజకీయ శత్రువుగానే కాక, బహుజన వర్గాల అవకాశాలను ఆక్రమించిన సామాజిక ప్రతినిధిగా చిత్రీకరించేందుకు రేవంత్ పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తున్నారు. ఈ రాజకీయ క్రీడలో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాత్మక సంకేతాలను పంపుతున్నారు. కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న ఆస్తులు, వారి సామాజిక వర్గం ఎంత ఉందో, వారు అనుభవిస్తున్న పదవులు ఎన్ని అనే అంశాలపై పరోక్షంగా, ప్రత్యక్షంగా సభల్లోను, సభల వెలుపల ప్రస్తావించడం ద్వారా ప్రజల్లో ఆలోచన రేకెత్తించే ప్రయత్నం చేస్తున్నారు. వెలమ దొరల పాలనలో నష్టపోయిన బహుజన బిడ్డలకు అధికారాన్ని అందించామనే నరేటివ్‌ను బలోపేతం చేయడం ద్వారా ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టడమే రేవంత్ రెడ్డి మార్క్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది.శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ లాంటి నేతలు మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారు.కేసీఆర్‌ను ఉద్దేశించి చావు దప్పు కొడతాం అనడం, వెలమ సామాజిక వర్గాన్ని నేరుగా హెచ్చరిస్తూ పరుష పదజాలంతో విరుచుకుపడటం వెనుక.. బీఆర్ఎస్ కౌంటర్ దాడి చేస్తే దానిని దొరలు-బహుజనుల మధ్య ఘర్షణగా మలిచే ఆంతర్యం దాగి ఉందనేది కొట్టిపారేయలేము. తాండ్ర పాపారాయుడి పౌరుషం ప్రస్తావిస్తూ, సీఎం రేవంత్‌కి తెల్వకుండానే అంతు చూస్తాం అంటూ తొడగొట్టడం వెనుక కేవలం ఆవేశం మాత్రమే కాకుండా, వెలమ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తున్నారనే భావనను దిగువ వర్గాల్లోకి బలంగా వంపాలనే ఆలోచన స్పష్టమవుతోంది.బిఆర్ఎస్ తన పది సంవత్సరాల పాలనలోని అభివృద్ధిని చూపి పుంజుకోవాలని చూస్తుంటే, కాంగ్రెస్ సర్కార్ మాత్రం కేసీఆర్ కుటుంబాన్ని పొలిటికల్‌గా మాత్రమే కాకుండా సోషియో-పొలిటికల్‌గా కార్నర్ చేయడానికి సిద్ధమైంది. సెంటిమెంట్లు, కుల సమీకరణాలు అత్యంత సున్నితంగా ఉండే తెలంగాణ రాజకీయాల్లో ఈ సామాజిక వర్గాల ' వ్యతిరేక ప్రచారం రాబోయే రోజుల్లో ఎంతటి విధ్వంసకర రాజకీయ పరిణామాలకు దారితీస్తుందో, ఎవరికి రాజకీయ లబ్ధి చేకూరుస్తుందో వేచి చూడాలి.



నకిలీ విల్లా వెంచర్ బిల్డర్‌పై తెలంగాణ రెరా కొరడా!

హైదరాబాద్ : తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ మోసపూరిత బిల్డర్లపై తన ప్రతాపాన్ని చూపుతూ మరో సంచలన తీర్పు వెలువరించింది. సరైన అనుమతులు లేని విల్లా ప్రాజెక్ట్ పేరుతో ఓ అమాయక మహిళ నుంచి రూ. 79 లక్షలు భారీగా వసూలు చేసి, ఆపై నిర్మాణం పూర్తి చేయకుండా చేతులెత్తేసిన ఓ కేటుగాడికి వ్యతిరేకంగా బాధితురాలికి అనుకూలంగా తీర్పునిచ్చింది. చట్ట నిబంధనలను ఉల్లంఘించి వినియోగదారులను మోసం చేసిన ఆ బిల్డర్‌కు భారీ జరిమానా విధిస్తూ రెరా కఠిన చర్యలు తీసుకుంది.ఎలాంటి చట్టపరమైన అనుమతులు, లేఅవుట్ అప్రూవల్స్ లేకపోయినా ఆకర్షణీయమైన ప్రకటనలతో సదరు బిల్డర్ విల్లా ప్రాజెక్ట్‌ను విక్రయిస్తున్నట్లు నమ్మించాడు. దీనిని నిజమని నమ్మిన బాధితురాలు విల్లా కొనుగోలు నిమిత్తం విడతలవారీగా మొత్తం రూ. 79 లక్షలను ఆ సంస్థకు చెల్లించింది. అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగకపోగా, కనీస నిర్మాణాలు కూడా పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ రెరాను ఆశ్రయించింది.బాధితురాలి ఫిర్యాదును అత్యంత సీరియస్‌గా పరిగణించిన టీఎస్‌రెరా అధికారులు ఇరువర్గాల వాదనలను విచారించి సమగ్ర దర్యాప్తు జరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రాజెక్ట్ చేపట్టడం, డబ్బులు వసూలు చేసి మోసం చేయడం నిరూపితం కావడంతో రెరా చట్టం ప్రకారం బిల్డర్‌ను దోషిగా తేల్చారు. బాధితురాలి నుంచి వసూలు చేసిన అసలు మొత్తం రూ. 79 లక్షలను, ఎలాంటి జాప్యం లేకుండా చెల్లించాలని స్పష్టం చేసింది.అంతేకాకుండా, ఆ మొత్తంపై కాలయాపన చేసినందుకు గాను వార్షికంగా 10.7 శాతం వడ్డీని కలిపి బాధితురాలికి తిరిగి చెల్లించాలని రెరా తన తీర్పులో తేల్చిచెప్పింది.

బీరంగూడ గుట్టపై ఘనంగా వినాయక నిమజ్జనం

-రూ.3 లక్షలకు లడ్డూ వేలం..
వెండి నాణేలకు పోటాపోటీ..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 24 (ప్రజా కలం) ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్‌లోని బీరంగూడ గుట్ట వద్ద వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.



బీరంగూడ గుట్ట వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు ముగింపు సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలంపాటలో పెద్ద లక్ష్మణ్ రూ.3 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.ఐదు వెండి నాణేల వేలంపాటలో శ్రీకాంత్ (సుల్తాన్‌పూర్) రూ.70 వేలు, రాజు (ఎన్ఆర్ఐ కాలనీ) రూ.58 వేలు, వికాస్ (లక్ష్మణ్) రూ.42 వేలు, సుజయ్ (కేఎస్‌జీ) రూ.60 వేలు, రాజు (ఉస్కేబావి తోట) రూ.46 వేలకు నాణేలను దక్కించుకున్నారు. గత 15 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏడాది లడ్డూ వేలంపాటలో భక్తుల పాల్గొనడం పెరుగుతోందని, వేలంలో లడ్డూ దక్కించుకున్న వారికి విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. నిమజ్జన ఊరేగింపులో వివిధ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి..

కొలిమిగుండ్లలో మండల సర్వసభ్య సమావేశం

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కారపాకుల నాగవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని బెలుము, బెలుము సింగవరము, మిర్జాపురం, కొలిమిగుండ్ల, కనకాద్రిపల్లె, చింతలాయపల్లె, కమ్మవారి పల్లె, లక్ష్మంపల్లె, ఎర్రగుడి, పెట్టికోట గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు కోసం బోర్ వేయించడానికి సభలో సభ్యులతో తీర్మానం చేసి జెడ్పీ నిధులు మంజూరు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు నేటితో పదవీకాలం ముగిసినందునఎంపీటీసీ సభ్యులందరికీ శాలువాకప్పి అధికారులు ఘనంగా సన్మానించారు.అనంతరంజడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డినికూడా వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి బాబు, డిప్యూటీ తహసిల్దార్ విశ్వతేజ, అధికారులు ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ ఇందిరా దేవి

చిట్వేలి : పుల్లంపేట మండలంలోని ఎస్‌బివిడి సభ ఉన్నత పాఠశాలను మంగళవారం తిరుపతి డివిజనల్ విద్యాశాఖ అధికారిణి ఇందిరా దేవి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎస్ఎస్‌సి 2025- 2026 ఫలితాల గురించి సమీక్షించి ప్రస్తుతం అమలు చేస్తున్న మిషన్ మార్చ్ 2027 గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. మార్చి -2027 లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత శాతం సాధించాలని సూచించారు. అలాగే మండలాన్ని జిల్లాలో ముందంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డివిజన్ విద్యాశాఖ అధికారి తో పాటు మండల విద్యాశాఖ అధికారి -1 జి. చక్రధర్ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధులను అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల విధుల నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ జయకృష్ణ అధ్యక్షతన ఆర్వో, ఏఆర్వోలతో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆర్వో, ఏఆర్వోల నియామకానికి ఆమోదం తెలిపిందన్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమైనదని తెలిపారు. ఆర్వో, ఏఆర్వోల పనితీరుపైనే ఎన్నికల విశ్వసనీయత ఆధారపడి ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై అధికారులు అందరికీ తగిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సీనియర్ అధికారులు తమ కింద పనిచేసే సిబ్బందికి సరైన మార్గదర్శకత్వం చేయాలని తెలిపారు. మొదటి విడతగా పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తాజా సూచనలతో అప్ డేట్ గా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శారదా దేవి, ఉప కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ బాబు, ఏసిపి మూర్తి మరియు వివిధ విభాగాల అధికారులు ఆర్వోలు పాల్గొన్నారు

సానుకూల దృక్పథంతోనే సుఖమయ జీవితం

తిరుపతి : జీవితంలో ఎదురయ్యే సమస్యలను కష్టాలుగా కాకుండా సవాళ్లుగా స్వీకరిస్తేనే ప్రయాణం సుఖమయంగా సాగుతుందని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.తిరుపతిలోని రాస్ భవన్‌లో పొదుపు సంఘాల మహిళల కోసం నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితంలో సుఖదుఃఖాలు, గెలుపోటములు సహజమని, పరిస్థితుల కంటే వాటిని మనం స్వీకరించే విధానమే మన ఉల్లాసాన్ని నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రతికూల ఆలోచనలు ఒత్తిడిని పెంచుతాయని, సానుకూల దృక్పథం మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఇతరులతో జీవితాలను పోల్చుకోకుండా, ఉన్న వనరుల పట్ల కృతజ్ఞతా భావంతో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

హమారా ప్రసాద్‌పై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

- ఎస్పీ కార్యాలయం వద్ద దళిత నేతల విజ్ఞప్తి

తిరుపతి : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ నెల 21వ తేదీన తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో హమారా ప్రసాద్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయగా, దీనిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిందితుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ కి సిఫార్సు చేయడం జరిగింది.కలెక్టర్ సిఫార్సుల మేరకు, ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద దళిత ముద్దుబిడ్డ తాళ్లపాక దాము, జై భీమ్ సేన అధ్యక్షుడు పవర్ రామచంద్రన్ మరియు పలువురు దళిత సంఘాల నాయకులు సమావేశమయ్యారు.